https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 | సంచిక : 304 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | శుక్రవారం, సెప్టెంబర్,4, 2026 | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు: హరీశ్ రావు

మెదక్, సెప్టెంబర్ 3: జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=హా హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీలతో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=హా హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు. తక్షణమే కాళేశ్వరం కాలువల పనులకు నిధులు విడుదల చేయాలని.. రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి సంగమేశ్వర బసవేశ్వర, ఘనపురం ఆనకట్ట ఎత్తు పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## కొండా సురేఖను బర్తరఫ్ చేస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం!

హైదరాబాద్, సెప్టెంబర్ 3: తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపిన కొండా సురేఖ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొండా సురేఖ రాజీనామా చేస్తారా?.. బర్తరఫ్ చేస్తారా? అంటూ కొనసా గుతున్న ఉత్కంఠకు తెరపడింది. సురేఖను బర్తరఫ్ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఆమోద ముద్ర లభించగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ సిఫారసు లేఖను గవర్నర్ శివ ప్రతాప్‌శుక్లాకు పంపించారు. రాజీనామాకు కొండా సురేఖ అంగీక రించకపోవడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమించింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిని నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక.. కొండా సురేఖ, చిన్నారెడ్డి విషయంలో ఏఐసీసీ తీసుకున్న



నిర్ణయంపై కాంగ్రెస్ క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వాళ్ల పట్ల కఠినంగానే ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. పార్టీపై గౌరవం లేనివాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కాంగ్రెస్ క్యాడర్ చెబుతోంది.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయడం దారుణం

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్..

నారాయణపేట : తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖను బర్తరఫ్ చేయడం అన్యాయమని అన్నారు. పార్టీ అంతర్గత విషయమైనా ఓ బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం దారుణమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో 'బీఆర్ఎస్ రైతు గర్జన' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎంతోమంది రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు మాట్లాడారని, కానీ ఓ బీసీ మహిళపై మాత్రమే చర్యలు తీసుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మహిళ కాబట్టే మంత్రి పదవి నుంచి తొలగించారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. అనేక మంది పార్టీ లైన్ దాటినా వారిపై చర్యలు లేవన్నారు. కొంతమంది మంత్రులకు ఒక న్యాయం.. సురేఖకు



మరో న్యాయమా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. అనేక మంది మంత్రులపై అవినీతి, కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వచ్చాయని, వారిపై చర్యలు లేవని మండిపడ్డారు. బీసీలను ఇప్పటికే కాంగ్రెస్ అనేక రకాలుగా మోసం చేసిందని, సురేఖ పట్ల కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరించిందని ఆయన ధ్వజమెత్తారు.

## ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిపై వేటు.. పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు..



**హైదరాబాద్,సెప్టెంబర్,03:** తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సిఫారసు లేఖను తెలంగాణ గవర్నర్‌కు పంపిన సీఎంవో.. అదే సమయంలోచిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారెడ్డి స్థానంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రేవంత్ సర్కార్ నిర్ణయంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాజకీయాల్లో పెద్దఎత్తున చర్చ మొదలైంది. ఈ నిర్ణయంతో పార్టీ క్రమశిక్షణ లైన్ దాటితే ఎవరినీ ఉపేక్షించేది లేదని అగ్రనాయకత్వం స్పష్టం చేసినట్లయింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆగస్టు 16వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. తన పనులకూ ఆయన అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. తన ఓపిక నశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి తిరగబడతానని చిన్నారెడ్డి హెచ్చరించారు.

## కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 03: తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికీ చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొండా సురేఖ జన్మదినం సందర్భంగా వరంగల్ జిల్లాలోని గీసుకొండలో ఆమె జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె కుమార్తె సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె తీవ్ర వ్యాఖ్య లు చేశారు. అవి వైరల్ అయ్యాయి. కొండ సురేఖ కుమార్తె వ్యాఖ్య లపై పార్టీలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కొండా సురేఖకు పార్టీ నోటీసులు జారీ చేసింది. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది. దీంతో క్రమశిక్షణ కమిటీకి కొండా సురేఖ లేఖల ద్వారా వివరణ ఇచ్చారు.కొండా సురేఖపై పార్టీ అధిష్ఠానం ఆగ్రహంతో ఉందని.. తీవ్ర నిర్ణయం తీసుకుంటుందనే చర్చ నడుస్తోంది. మరో వైపు సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరిస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ కేబినెట్‌లోకి కొత్త వారిని తీసుకుంటారనే చర్చ కూడా నడుస్తుంది. దీంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై విధంగా స్పందించారు.

## సోషల్ మీడియాలో జెన్ జీ క్రియాశీలకం.. అందుకు తగ్గట్టుగా సిద్ధమవ్వాలి: సీఎం చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్ 3: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్ష తన కేబినెట్ సమావేశం ముగిసింది. ప్రధానంగా ఎల్‌నినోపైనే కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. మైనస్ 52 శాతంలో వర్షాలు పడుతున్నాయని.. తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని, సీడ్ బాల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది. పశు గ్రాసంపై దృష్టి పెట్టాలని కోరింది. కరవు పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం నుంచి ఏ విధంగా నిధులు రాబట్టాలనే అంశంపైనా మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీరు ఇవ్వడంపై ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. సీఎం కేబినెట్‌లోకి రాగానే అందరూ లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలియజేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజినీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. మంత్రులందరూ ప్రజలలోకి వెళ్లాలని చెప్పారు. 'మనం ఇన్ని పనులు చేస్తున్నాం.. వీటన్నింటినీ ప్రజలకు చెప్పుకోవాలి. కొత్త జనరేషన్ జెన్ జీ అన్ని విషయాలపై అవగాహనతో ఉంది. వాళ్లు సోషల్ మీడియాలో క్రియాశీలకంగా ఉన్నారు. మనం కూడా అందుకు తగినట్టుగా సిద్ధమవ్వాలి. మనం చేస్తున్న మంచిని జెన్ జీ వద్దకు తీసుకువెళ్లాలి' అని సూచించారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులతో చంద్రబాబు అన్నారు. తప్పుడు, ఫేక్ ప్రచారాలు చేయడంలో వైసీపీ ముందు ఉ



ంటుందని విమర్శించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై కూడా వైసీపీ సిగ్గు లేకుండా దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ పూర్తైనా అది కూటమి ప్రభుత్వం చేసిందే అని.. ఈ విషయం ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను కూడా అదుపు చేయాల న్నారు. దీనిపై ఉన్న కేబినెట్ సబ్ కమిటీ ధరలపై జాగ్రత్తగా ఎప్పటిక ప్పుడు గమనించాలని అన్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు ధరల పెరుగుదలపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు కోరారు.

## అభిషేక్ బెనర్జీ కార్యాలయంపై దుండగుల దాడి!

**కోల్‌కతా,సెప్టెంబర్,03:**కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. గురువారం తెల్లవారుజామున మాస్కులు, హెల్మెట్లు ధరించిన దుండగులు కార్యాలయంలోకి ప్రవేశించి నానా రభసా సృష్టించారు. వస్తువులను చెల్లాచెదురుగా పడేసి, అద్దాలను పగలగొట్టారు. కొన్నింటి వస్తువులను తమ వెంట తీసుకెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను అభిషేక్ బెనర్జీ షేర్ చేశారు. ఈ దాడి వెనుక బీజేపీ ఉందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై పశ్చిమబెంగాల్ గవర్నర్, హోం మంత్రి అమిత్ షా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి తనపై బెదిరింపులకు దిగుతున్నారని ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. టీఎంసీ పార్టీని, తనను చూసి సీఎం భయపడుతున్నారని అన్నారు. 'రాష్ట్రంలోని ప్రతిపక్షం హింసాత్మ ఘటనలు, దాడులు, బెదిరింపులు గురవుతుంటే సీఎంకు అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేనట్టే అని తేల్చి చెప్పారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను తాము ఎన్నటికీ మర్చిపోబోమని కూడా చెప్పారు.ఈ దాడిపై టీఎంసీ ఐటీ సెల్ ఇంచార్జ్ ఉపాసన చౌదరి స్పందించారు.



బీజేపీతో సంబంధంతో ఉన్న వారే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. తెల్లవారుజామున 3.30 గంటలకు నిందితులు కార్యాలయానికి వచ్చి అక్కడి సెక్యూరిటీ గార్డులపై దాడి చేశారని అన్నారు.

## హైదరాబాద్‌లో నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్,సెప్టెంబర్,03:**నిరక్షరాస్యులైన ముగ్గురు వ్యక్తులు బతుకుదెరువు కోసం గిగ్ వర్కర్లుగా మారారు. స్మార్ట్‌ఫోన్‌లో రీల్స్ చూసి నకిలీ నోట్ల తయారీ విధానం తెలుసుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో దొరికిన ఫోన్ నంబర్‌లో సంప్రదించి ముడిసరుకు, ఉపకరణాలు పొందారు. వాటర్ మార్కు కోసం ర్యాపింగ్ కవర్లను నైపుణ్యంతో కత్తిరించి వాడారు. ఇలా రూపొందిన నకిలీ నోట్లను రాత్రి వేళల్లో వైన్, పాన్‌షాపుల వద్ద మారిపడి చేస్తూ శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కారు. కేసు వివరాలను బుధవారం రాజేంద్రనగర్‌లోని కార్యాలయంలో అదనపు డీసీపీ కేఎస్ రావు వెల్లడించారు. నల్లగొండ జిల్లా వాడిపట్ల చింతల్ తండాకు చెందిన సమీప బంధువులు రమావత్ రాము అలియాస్ మహమ్మద్, రమావత్ మోతిలాల్ గిగ్ వర్కర్లు కాగా, రమావత్ గాంధీ ఆటోడ్రైవర్. బతుకుతెరువు కోసం నగరానికి వలస



వచ్చి బాలాపూర్‌లో నివసిస్తున్నారు. ఈ త్రయం తేలిగ్గా డబ్బు సంపాదించడానికి అనువైన మార్గాలను అన్వేషించింది.

# ఎక్సైజ్ శాఖలో ప్రక్షాళన ఎస్సై పోస్టుల కుదింపు..!



- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భారీగా బదిలీలు... -నారాయణపేట ఎక్సైజ్ సీఐ గా సైదులు నియమకం...
- సీఐ బి.అనంతయ్య శేరిలింగంపల్లికి బదిలీ... - నారాయణపేట ఎస్హెచ్ఓ సీఐ,రెండు ఎస్సై పోస్టులకే పరిమితం...!
- గతంలో మూడు ఎస్సై పోస్టులు... - బదిలైన సిఐ,ఎస్సైలు రిలీవ్... డీకే చాటింపు ప్రత్యేక కథనం...






నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో అత్యంత భారీ ప్రక్షాళన జరిగింది. ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ పెద్ద ఎత్తున ఎక్సైజ్ అధికారులను బదిలీ చేస్తూ..పలువురికి పదోన్నతులు కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేశారు.శాఖ హిస్టరీలోనే ఏకకాలంలో ఇంత పెద్ద సంఖ్యలో స్థానచలనం కల్పించడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వం ఈ బదిలీలను కేవలం సాధారణ ప్రక్రియలా కాకుండా శాఖలో జవాబు దారీతనం పెంచేందుకు కొన్ని కఠినమైన నిబంధనలతో చేపట్టింది.అధికారులకు వారి సొంత ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పోస్టింగ్‌లు ఇవ్వకూడదని,వేరే జిల్లాలకు పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ కావడంతో తప్పని పరిస్థితిలో పలువురు అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్ళవలసి వచ్చింది.

DK SARADHYAM LOO D CHAATIMPU దీకే చాటింపు తెలంగాణ దిన పత్రిక వాయిస్

**ఎస్సై పోస్టుల కుదింపు**

నారాయణపేట ఎస్ హెచ్ఓ పరిధిలో ఇదివరకు మూడు రేంజ్ లకు ముగ్గురు ఎస్సైలు విధులు నిర్వహించారు. నారాయణపేట రేంజ్ పరిధిలో నారాయణపేట, నర్వ మండలాల ఉన్నాయి. అలాగే ధన్వాడ రెంజ్ పరిధిలో మరికల్,ఉట్కూరు మండలాలు ఉన్నాయి. మక్తల్ రేంజ్ పరిధిలో కృష్ణా, మాగనూర్, మక్తల్ మండలాలు ఉన్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళనతో రెండు రేంజ్ లు మాత్రమే ఏర్పాటు కానున్నాయి.ఈ సర్కిల్ పరిధిలోని ఎనిమిది మండలాలను ఎక్సైజ్ అధికారులు ఏ విధంగా విభజిస్తారో వేచి చూడాలి..! ఇదివరకు ఉన్న ముగ్గురు ఎస్సై పోస్టుల్లో ఒక పోస్టును తొలగించి..తాజా బదిలీల్లో ఇద్దరు ఎస్సైలను మాత్రమే అధికారులు ఈ ఎస్ హెచ్ ఓ కు నియమించారు.మొదటి నుంచి సీఐ,మూడు ఎస్సై పోస్టులతో కొనసాగిన నారాయణపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం తాజాగా ఒక సీఐ,రెండు ఎస్ ఐ పోస్టులకు పరిమి తమైంది. అలాగే గతంలో మూడు హెడ్ కానిస్టేబుల్స్ పోస్టులు ఉండగా ప్రభుత్వం ఒక పోస్టును తొలగించి రెండు పోస్టులకే పరిమితం చేసింది. అలాగే ఇదే జిల్లాలోని కోస్గి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సిఐ తో పాటు మూడు ఎస్సై పోస్టులు ఉండగా తాజాగా అక్కడ రెండు ఎస్సై పోస్టులకు పరిమితం చేశారు. ఇదేవిధంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు సర్కిల్ పరిధిలో ఎస్సై పోస్టులను ఎక్సైజ్ అధికారులు కుదించారు.

**రిలీవ్ అయిన అధికారులు**

ఎక్సైజ్ సీఐ,ఎస్సై కేడర్ అధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఈనెల 2న (బుధవారం)ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఆమోదంతో గ్రేటర్ హైద రాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ (ఇన్చార్జి)హరికృష్ణ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు ప్రస్తుత పోస్టు నుంచి వెంటనే రిలీవ్ అయి,కొత్తగా కేటాయించిన స్థానాల్లో తక్షణమే విధుల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొనడంతో బదిలీ అయిన అధికారులు గురువారం మహబూబ్ నగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాల నుంచి సిఐలు,ఎస్సైలు రిలీవ్ అయ్యారు.

**బదిలీ అయిన ఎక్సైజ్ సీఐ,ఎస్సైల వివరాలు...**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎక్సైజ్ పరిధిలోనూ పలువురు అధికారులకు స్థానచలనం కలిగింది. నారాయణపేట ఎక్సైజ్ సీఐ బి.అనంతయ్య శేరిలింగంపల్లికి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో నల్లగొండ డీటీఎఫ్ సీఐ సైదులు నియమితులయ్యారు. అలాగే నారాయణపేట ఎక్సైజ్ సర్కిల్ ఎస్ఐలు గురువయ్య దేవరకొండకు, రమేష్ కోదాడ చెక్ పోస్టుకు, శిరీష తుంగతుర్తికి బదిలీ అయ్యారు. కోస్గి సీఐ బాలకృష్ణ మల్కాజిగిరికి బదిలీ కాగా..నారాయణపేట బీఎంపీపీలోపనిచేస్తున్న శ్రావణ్ కుమార్ సైబరాబాద్ పరిధిలోని పటాన్ చెరువుకు బదిలీ అయ్యారు.అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని పలువురు సిఐలు, ఎస్ఐలకు స్థానచలనం కలిగింది.

## 6 న ఆర్ఎంపీ పి ఏం పిల చలో హైదరాబాద్

## బ్రతుకు భరోసా -- వ్యవస్థ మనుగడ కోసము




ఆర్మూర్ విలేకరి సెప్టెంబర్ 3 (డీకే.చాటింపు): రాష్ట్రవ్యాప్తంగా ఆర్.ఎం.పి-పి.ఎం.పి. వైద్య మిత్రుల అత్యవసర ఐక్యవేదిక సమావేశము ఏర్పాటుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని పెరుగుతున్న కేసులు, పోలీసుల వేధింపులు, భయాందోళనల మధ్య ఎంతోమంది ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్య మిత్రులు తీవ్ర మానసిక ఒత్తిడితో జీవిస్తున్నారనీవైద్యం చేస్తూ ప్రజలకు సేవ చేయాల్సిన చేతుల కేసుల భయంతో వణికే పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ శివారు ప్రాంతాల్లో, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాత్రి పగలు అనే తేడా లేకుండా అత్యవసర సమయాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సహాయం అందిస్తున్న మన వైద్య మిత్రులు, నేడు తమ భవిష్యత్తు ఏమిటో తెలియని పరిస్థితిలో ఉన్నారనీ అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యులపై దాదాపు 700 కేసులు నమోదైనవి రాష్ట్రస్థాయిఅత్యవసర సమావేశం తేదీ: 06-09-2026, ఆదివారంసమయం: మధ్యాహ్నం 1:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సుందరయ్య విజ్ఞాన భవన్, బాగ్ లింగంపల్లి, నారాయణగూడ లో ఐక్యవేది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు పులగం మోహన్ తెలిపారు ఇట్టి సమావేశానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని కావున రాష్ట్రం నుంచి అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు సమైక్య రాష్ట్ర అధ్యక్షులుశ్రీ శంకర్ ముదిరాజు గారి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించబడుతుంది అని అన్నారు.డాక్టర్ గోవింద్ రెడ్డి గారు.విజ్ఞాన దర్శిని అధ్యక్షులు శ్రీ రమేష్ గారుముఖ్య అతిథులు మరియు ప్రముఖుల సమక్షంలో మన సమస్యలపై విస్తృతంగా చర్చించి, చట్టపరమైన మార్గాలు, రక్షణ చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం పొందేలా ఈ సమావేశన్నీ ఏర్పాటు చేస్తున్నామన్నారు

## పెగడపల్లి గ్రామాలలో 15 సీసీ కెమెరాలు

## ప్రారంభించిన పోలీస్ కమిషనర్

### ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానం






నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్3 (డీకే చాటింపు): గురువారం నాడు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయలో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 15 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము ఎంతో సంతోషమని , ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని , సీసీ కెమెరాలద్వారాగ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించ వచ్చని , నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలుఏర్పాటుచేయాలని , పోలీస్ శాఖకుసహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు వారి భద్రత కోసం సి సి కెమెరా లను పెట్టాలని చెప్పారు. ఇది వారి భాధ్యత గా తీసుకోవాలి. దుకాణాల యజమానులు తప్పనిసరిగా సి. సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పెగడపల్లి గ్రామంలో 15 కెమెరాలు పెట్టి సహాం డ్రగ్స్ నివారణ , సైబర్ నేరాల పట్ల అవగాహన రోడ్డు ప్రమాదా లను నివారణ కోసం అన్నీ రకాలజాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు. 2025 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదం లో 340 మంది చనిపోగా అందులో 200 మంది గ్రామస్థాయిలో జరిగిన రోడ్డు ప్రమాదాల వలన మరణించడం జరిగిందని తెలిపారు.

తదుపరి విద్యార్థినిలు గ్రామంలో గల మహిళలు మరియు డ్వాక్రా గ్రూపు మహిళలతో వారి యొక్క బాగోగుల గురించి చర్చించి విద్యార్థులు ఎలాంటి ఆకర్షణలకు గురికాకుండా ఇంట్లో తల్లిదండ్రులకు అన్ని రకాలుగా సహకరిస్తూ విద్యను చక్కగా అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో బోధన్ ఎ.సి.పి. శ్రీ శ్రీనివాస్ , బోధన్ రూరల్ సీఐ శ్రీ విజయ్ బాబు , రూరల్ ఎస్. ఐ శ్రీ రాజశేఖర్ , గ్రామ సర్పంచ్ శ్రీమతి రచన సుదర్శన్ షాలిమార్ ఆచరిస్ మేనేజర్ శ్రీ ఇమ్రాన్ ముళ్ళ , గ్రామ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పోతు రెడ్డి , ఉపసర్పంచ్ శ్రీ ఎండి షబ్బీర్ , విలేజ్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ సాయిబాబు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న

# షైన్ విద్యార్థులు..

## - చైర్మన్ మూగల కుమార్ యాదవ్ వెల్లడి




హనుమకొండ సెప్టెంబర్ 3 (డీకేచాటింపు) హనుమకొండ, బాలసముద్రం లోని స్థానిక షైన్ ప్రైమరీ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీకృష్ణుని జీవిత విశేషాలు, ఆయన బోధనలు మరియు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమం, నృత్యాలు, భక్తి గీతాలతో వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు. ఇటువంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవ భావం పెంపొందుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షైన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్ రమా యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ సబిత వర్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగానారాయణపేట

## డిపోకు అత్యధిక ఆదాయం

### -డిపో ఉద్యోగులకు మిఠాయి పంపిణీ... -మహబూబ్‌నగర్ రీజియన్ స్థాయిలో నారాయణపేట డిపో ప్రథమ స్థానంలో... -ఆర్టీసీ డిపో మేనేజర్ రేసు రామ్మోహన్...




నారాయణపేట,(డీకే చాటింపు): రాఖీ పౌర్ణమి సందర్భంగా నారాయణపేట ఆర్టీసీ డిపో నిర్వహించిన ప్రత్యేక బస్సు సర్వీసుల ద్వారా మహబూబ్‌నగర్ రీజియన్ స్థాయిలో నారాయణపేట డిపో ప్రథమ స్థానంలో నిలిచిందని స్థానిక డిపో మేనేజర్ రేసు రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చి అత్యధిక ఆదాయం సాధించినందుకు ఉద్యోగులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఆదేశానుసారం నారాయణపేట ఆర్టీసీ డిపో లోని ఉద్యోగులకు డిపో మేనేజర్ స్వీట్స్ పంపిణీ చేశారు.రాఖీ పౌర్ణమి స్పెషల్ ఆపరేషన్ గత నెల 27నుంచి 31వరకు విజయవంతంగా నిర్వహించగా నారాయణపేట ఆర్టీసీ డిపో అత్యధిక ఆదాయాన్ని సాధించిందని తెలిపారు. మహబూబ్‌నగర్ రీజియన్ స్థాయిలో నారాయణపేట డిపో ప్రథమ స్థానంలో నిలిచినందుకు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ రేసు రాంమోహన్ డిపో ఉద్యోగులను అభినందించారు.ఈ విజయానికి ప్రతి ఉద్యోగి చేసిన కృషి,సమిష్టి కృషి కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపోకు మరింత మంచి ఆదాయం సాధించి,నారాయణపేట డిపోకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఉద్యోగులకు ఆయన సూచించారు. ఉద్యోగులందరికీ డిపో మేనేజర్ స్వీట్స్ పంపిణీ చేశారు.

## ఇప్పుడు అదిలాబాద్ ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్

**అదిలాబాద్,** : ఏపీలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం కాగా, దీనిపై కూటమి ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ఇది తమ ఘనతేనని క్లెయిమ్ చేస్తున్నాయి. తమ హయాంలోనే దాదాపు ఎయిర్ పోర్ట్ పనులు పూర్తికాగా, సీఎం చంద్రబాబు ఫినిషింగ్ వర్క్ పూర్తి చేశారని వైసీపీ అంటోంది. తాము ఏది సాధించినా క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీకి అలవాటు అయిందంటూ కూటమి నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ విషయంలోనూ క్రెడిట్ గేమ్ మొదలైంది. సాధించింది తామేనని బీజేపీ నేతలు చెబుతంటే, బీజం వేసింది తానేనని, మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎంపీ సోయం బాపూరావు వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మంజూరు, పనులకు అనుమతులపై మాజీ ఎంపీ సోయం బాపూరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, దానికి గతంలో బీజం వేసింది తానేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు హాజరయ్యారు. ముందుగా గ్రామనికి చేరుకున్న నాయకులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం దిశా నిర్దేశం చేశారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం, సెప్టెంబర్,4, 2026

# బీసీ వర్గాలకు ఎట్టకేలకు దక్కిన న్యాయం..!

కీలకతీర్పును వెలువరించిన భారత సుప్రీంకోర్టు.. బీసీ వర్గాల రిజర్వేషన్ల విషయంలో ఒక పెద్ద అవరోధాన్ని తొలగించింది. క్రీమీలేయర్‌ను అన్వయించే అంశంపై స్పష్టతనిచ్చిన సుప్రీంకోర్టు..కొందరు ఉన్నతాధికారుల తప్పుడు వైఖరి కారణంగా ఇరవై రెండు యేళ్లుగా రిజర్వేషన్ల హక్కుకు దూరమైన బీసీ బిడ్డల హక్కులను సగౌరవంగా పునరుద్ధరించింది. కంటికి కనిపించని, న్యాయస్థానాల పరిశీలనకు చిక్కని కుల వివక్ష.. బడుగు వర్గాల అభ్యర్థుల విషయంలో అనేక విధాలుగా అమలవుతున్నది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. క్రీమీలేయర్‌ను నిర్ణయించ డానికి, ఆదాయాన్ని గణించడానికి అనుసరించిన విభిన్న ప్రమాణాలను వివక్షగా పేర్కొన్న సుప్రీంకోర్టు.. ఓబీసీ అభ్యర్థుల క్రీమీలేయర్ స్థితిని నిర్ణయించడానికి తల్లిదండ్రుల ఆదాయమే ఏకైక ప్రమాణం కాదని పేర్కొంది. నాటి విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం కారణంగా.. దేశంలోని మెజారిటీ వర్గమైన బీసీలకు (జాతీయ స్థాయిలో ఓబీసీలు) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటిసారిగా రిజర్వేషన్లు దక్కాయి. వెనుకబడిన వర్గాలకు చేయూతను అందించిన పాపానికి వీపీ సింగ్ చివరికి తన ప్రధాన మంత్రి పదవిని కోల్పోవాల్సి వచ్చింది. 1993 నుండి ఓబీసీ రిజర్వేషన్లు అమలు అయినవి. ఆ తర్వాత 2004లో డీఓపీటీ అదే అంశంపై ఒక వివరణ లేఖని విడుదల చేసింది. దీని ద్వారానే.. బీసీల ఉద్యోగావకాశాలను గద్దలు తన్నుకు పోయే కుతంత్రానికి తెర తీయబడింది. 2004 అక్టోబర్ 14న, కేంద్రం జారీ చేసిన లేఖలో.. ఖూజలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల విషయంలో.. ఆయా సంస్థలలోని ఉద్యోగుల కేటగిరీలను ప్రభుత్వ సంస్థలలోని పోస్టులతో సమానత్వ మూల్యాంకనం చేయనట్లయితే, ఆదాయ సంపద పరీక్ష ఆధారంగా క్రీమీలేయర్ స్థితిని తప్పనిసరిగా నిర్ణయించాలని గుర్తించింది. వేతనాల నుండి వచ్చే ఆదాయం, ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయాన్ని (జీతాలు మరియు వ్యవసాయ భూమి మినహా) విడిగా అంచనా వేయాలని నిర్దేశించింది. ఇటు వేతన ఆదాయం కానీ.. అటు ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం కానీ.. వరుసగా మూడు సంవత్సరాలు నిర్దేశించిన పరిమితిని మించితే.. వారి పిల్లలు క్రీమీలేయరుగా పరిగణించబడ తారని పేర్కొన్నది. ఈ లేఖ కారణంగా.. క్రీమీలేయర్ నిర్ధారణ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు దక్కిన వెసలుబాటు.. ఖూజలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు దక్కకుండా పోయింది. ఆదాయాన్ని లెక్కించేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో జీతపు ఆదాయాన్ని పరి గణనలోకి తీసుకోవద్దన్నారు. అదే పీఎస్‌యూ, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల ఉద్యోగుల విషయంలో మాత్రం.. జీతపు ఆదాయాన్ని లెక్కించడం మొదలుపెట్టారు.. ఈ భేద భావం.. చాలా మంది బీసీ వర్గాల పిల్లలకు, రిజర్వేషన్ హక్కు దక్కకుండా చేసింది. మొన్న ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు.. బీసీ అభ్యర్థులను నానా అగచాట్లు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల మొండి వైఖరిపై మొట్టికాయలు వేసింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. వెనుక బడిన వర్గాల వారికి దక్కాల్సిన ప్రయోజనాలను ఓబీసీలలోని సామాజికంగా అభివృద్ధి చెందిన వర్గాలు కైవసం చేసుకోకుండా నిలువరించడం కోసమే క్రీమీలేయర్‌ను మినహాయించడం తప్ప.. అదే సామాజిక వర్గానికి చెందిన సమాన స్థానాల్లో ఉన్న సభ్యుల మధ్య కృత్రిమ వ్యత్యాసాలను సృష్టించడం కాదు. అని స్పష్టీకరించింది. హేతుబద్ధమైన సమర్థన లేకుండా అదే వెనుకబడిన తరగతిలోని ఒక వర్గానికి ప్రతికూలతలు కలిగించే వ్యాఖ్యానాన్ని అవలంబించడం సమానులను అసమానులుగా పరిగణించడమేనని, అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రైవేట్ సంస్థలు, పీఎస్‌యూలు, బ్యాంకుల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులకు భిన్నంగా పరిగణించడం, దాని ఆధారంగా రిజర్వేషన్ అర్హతను నిర్ణయించడం వివక్షకు సమానం అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆఫీస్ మెమోరాండంలో ప్రస్తావించిన అంశాల్లో ఏదైనా అస్పష్టత ఉంటే వివరణ లేఖల ద్వారా ఆ అస్పష్టతను తొలగించవచ్చు తప్ప.. ఆఫీసు మెమోరాండం ద్వారా దాఖలు పడిన హక్కుల ను ఆ తర్వాత ఇవ్వబడిన వివరణ లేఖ ద్వారా రద్దు పరచడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

# నిజామాబాద్ జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడిగా ఎర్రపాటి సత్యం

## కార్యవర్గానికి అభినందనలు తెలిపిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (డికే చాటింపు): నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ అధికారుల సంక్షేమ సంఘం ఎన్నికల లో గెలుపొందిన అధ్యక్ష కార్యదర్శులు పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిశారు. నిజాంబాద్ జిల్లా పోలీసు అధికారులసంక్షేమ సంగం అధ్యక్షుడిగా ఎర్రపాటి సత్యం (ఆర్మూర్ పిఎస్), ఉపాధ్యక్షులుగా ఎం వినోద్(ఆర్ ఐ నిజాంబాద్) జి అనిల్ రెడ్డి (ఎస్సై మాక్లూర్), కార్యదర్శిగా యాసిర్ అర్వత్ (ఎస్సై ఆర్మూర్), బి గోపాల్ సింగ్ సహాయ కార్యదర్శి ఏఆర్పిసి, బొల్లారం మధు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏఆర్పిసి, కోశాధికారిగా డి బాలకృష్ణ పిసి ఐదవ టౌన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బి భాస్కర్ పిసి ఎడపల్లి,కే పద్మ మహిళా కానిస్టేబుల్ మాక్లూ రూ, జే అనిల్ కుమార్ పిసి సిసిఎస్, తేలు శ్రీజ మహిళా కానిస్టేబుల్ భీమ్గల్, ఎల్ శ్రీనివాస్ ఏఆర్పిసి,ఎల్ రవి ఏఆర్పిసి, కో ఆప్షన్ సభ్యులుగా ఎం శారద మహిళా కానిస్టేబుల్ ఐదవ టౌన్ ,ఎం రాజశేఖర్ పిసి భీమ్గల్ లు ఎన్నికయ్యారనీ ఎన్నికల నోడల్ అధికారి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్ బి శ్రీరాములు ప్రకటించారు. పోలీసుల సంక్షేమం కొరకు అహర్నిశలు మా వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం కార్యవర్గానికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఈ సందర్భంగా అభినందనలు తెలియ చేశారు.

# కాళోజీ నారాయణరావు రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారం - 2026 గాను కవి, రచయిత నల్లగొండ రమేష్ ఎంపిక

కరీంనగర్ (డికె చాటింపు) : తెలంగాణ రచయితల సంఘం గత పదేళ్ళుగా అభ్యుదయ భావాలు కలిగిన సాహితీవేత్తలకు ప్రతిఏటా ప్రధానం చేస్తున్న కాళోజీ నారాయణరావు రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారాన్ని ఈ ఏడాది 2026 కి గాను కొమరం భీం అసిఫాబాద్ జిల్లాకు చెందిన కవి,రచయిత నల్లగొండ రమేష్ గారికి ఇవ్వనున్నట్లు తెరసం అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

కవి నల్లగొండ రమేష్ గారు విద్యార్థి దశ నుండే సాహిత్యం పై ఇష్టంతో కవితలు రాస్తున్నారు.వారి రచనలు సిరివెన్నెల',పెద్దవాగు గలగలలు' దీర్ఘ కవితలు సంక్షోభ స్వరం,కూడలి చెట్టు',దిగులు ద్వీపం"లాంటి సంపుటాలు రాయడమే కాకుండా ఆసిఫాబాద్ కవుల సంగం (ఆకసం) వ్యవస్థాపకులుగా వారు ఎన్నో సాహితీ కార్యక్రమాలు నిర్వహించారు .వారికి ఈ పురస్కారం వచ్చిన సందర్భంగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర బాధ్యులు గంద్ర లక్ష్మణ్ రావు, దాస్యం సేనాధిపతి సుదర్శనం వేణు శ్రీ ,కె ఎస్ అనంతచార్య, గుర్రాల మాధవ్ ,కల్వకుంట రామకృష్ణ ,దొమ్మటి శంకర్, అనిత, కాండూరి వెంకటేశ్వర్లు, సాయి చరణ్ అభినందించారు.. త్వరలోనే ఈ పురస్కార ప్రధానోత్సవం ఉంటుందని తెరసం బాధ్యులు తెలిపారు



# విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల్ (డీకే చాటింపు)సెప్టెంబర్ 3, 2026:విద్యాభివృద్ధిలో భాగంగాహోహోవిద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకొని, ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ బికర్ణదాస్ లతో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీ సర్వే, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూముల రీ సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదనపు గదుల పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో గల భూములలో రైతులు వరి సాగు చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, అధిక సాగునీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సు....




బెల్లంపల్లి(డీకే చాటింపు ) కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వంచక దగా పాలన, 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలపై బీ ఆర్ ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగాగురువారం బెల్లంపల్లి మండలంలోని తాళ్ళగురిజాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, నీటి పారుదల రంగం, యూరియా, విద్యుత్, రైతుభరోసా, రైతుభీమా తదితర రంగాల్లో చేసిన విధ్వంసాలపైన రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులూ సుభిక్షంగా ఉన్న తెలంగాణ రైతాంగం, ప్రస్తుత రేవంత్ కర్కశ పాలనలో అట్టడుగు స్థాయికి దిగజారిందని వాపోయారు. రేవంత్ ప్రభుత్వం 33 నెలల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 ఎకరాల రైతులకు 1,02,000 రూపాయలు, రుణమాఫీ 2,00,000 రూపాయలు, వరి పంటకు బోనస్ క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ప్రతి ఎకరాకు 12,500 రూపాయలు చొప్పున 6 పంటలకు 75,000 రూపాయలు, రైతు కూలీలకు, కౌలు రైతులకు సంవత్సరానికి 12,000 చొప్పున 2 సంవత్సరాలకు 24,000 రూపాయలు, తదితర సంక్షేమ పథకాలు రైతులకు బాకీ పడిన ప్రతీ రూపాయి వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా యూరియా, ఎరువులను పంపిణీ చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించాలని, రైతుభీమా ప్రీమియాన్ని తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతుల తరుపున దీ=ూ పార్టీ పక్షాన పోరాటాన్ని ఉద్యమంలా ఉధృతం చేస్తామని రేవంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా జి సంతోష్



ఆర్మూర్ విలేఖరి సెప్టెంబర్ 3 (డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ కిసాన్ నగర్ ద్వితీయ శ్రేణి ఆరోగ్య సంరక్షణ కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా జి సంతోష్ పదోన్నతి పొందారు కిసాన్ నగర్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి కి వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఉత్తర్వులను జి సంతోష్ పదవి బాధ్యతలు చేపట్టారు. సంతోష్ సార్ కు పదోన్నతి రావడం హర్షనీయ మని నిజామాబాద్ జిల్లా ధర్మ సమాజ పార్టీ అధ్యక్షుడు సుమన్, రిటైర్డ్ ఉద్యోగులు సత్యనారాయణ, మోహన్, బల్ల మురళి,రాజేష్ సహచర సూపర్వైజర్లుఅభినందించారు.

# ఇంటర్ విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్ బి ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (డీకే చాటింపు):హెచ్ సిఎల్ టెక్ఆధ్వర్యం లో HCL Tech bee వారు నిర్వహిస్తున్న ఐటీ మరియు నాన్ ఐటీ ఉద్యోగాల సెలక్షన్ కొరకు 2025 మరియు 2026 లో ఇంటర్ పూర్తిచేసిన వారు పాల్గొనాలని గిరిరాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రామ్ మోహన్ రెడ్డి, తెలిపారు.

దరఖాస్తుచేయుటకుఅర్హతలు

ఇంటర్ వీూజ/వీజుజ లో మొత్తం 75% మార్కులు మరియు గణితంలో 80% మార్కులు. Bipc, CEC/Vocational (Computers & Retail Management): మొత్తం 75% మార్కులు నిర్దేశిత అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ క్రిందిపత్రాలతో హాజరు కావాలని తెలిపారు. 10వతరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ లు ,ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ తో అర్హులైన ప్రతి విద్యార్థి సెప్టెంబర్ 5న శనివారం ఉదయం 10 గంటలకు జాబ్ డ్రైవ్‌కు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అర్హులైన అభ్యర్థులు ఈ క్రింది www.hcltechbee.com ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చునీ అన్నారు.గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ూఖజ ల్యాబ్ లోజాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు డా.రామ్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్.సి.ఎల్. తెలంగాణ ఏరియా ఇంచార్జ్ ఆర్.రాజేష్ కుమార్ ను మొబైల్ నంబరు 8074065803 / 9701665424 లో సంప్రదించాలని పేర్కొన్నారు.

# కోటగిరి లో 5న ఉపాధ్యాయ దినోత్సవం

నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (డీకేచాటింపు ): కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సర్వీసెస్ కిడ్స్ మరియు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటగిరి ఆధ్వర్యంలో 1973-74 ఎస్సేస్సీ బ్యాచ్ ఆర్థిక సహకారంతో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఈనెల 5న 2 గం. 30. నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమశీ ఉంటుందని పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు హనుమంతరావు తెలిపారు.తల్లిదండ్రులు, గురువులు ప్రత్యక్ష దైవాలు వారిని గౌరవించుకోవడం మన సాంప్రదాయం. మన ఊరు, మనబడి, మనం చదివిన పాఠశాలలో మనం కార్యక్రమాలలో పాల్గొనడం , మిత్రులను కలుసుకోవడం పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ,మన గురువులను గౌరవించు కోవడం చాలా సంతోష కరమని, అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని నిర్వాహకులు పిలుపినిచ్చారు.ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామంలోని ఇతర పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించుకునే ఈ ఉత్సవానికి, గౌరవ అతిథులు, 1973-74 బ్యాచ్ విద్యార్థులు, కిడ్స్ సభ్యులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.1973-74 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్పాన్సర్ చేయుటకు ముందుకు రావడం అభినందనీమణి కిడ్స్ అధ్యక్షులు తాటి వీరేశం వారిని అభినందించారు.

# ఆర్మూర్ ఎమ్మార్వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

ఆర్మూర్ విలేఖరి సెప్టెంబర్ 3 (డీకే చాటింపు):ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్థానిక ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.రెండు పడక గదుల దరఖాస్తులు ఎంత వరకు వచ్చాయని లబ్ధిదారుల ఎంపిక ఎలా చేస్తున్నారని ఎమ్మార్వో సత్యనారాయణ డిప్యూటీ ఎమ్మార్వో సుజాతను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తు స్వీకరించాలని ఎమ్మెల్యే సూచించారు.



# జపాన్ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మంత్రి

## కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్



క్యాతనపల్లి(డీకే చాటింపు): తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జపాన్‌లో పర్యటించి స్వదేశానికి తిరిగి వచ్చిన రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు మరియు మైనింగ్ శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయానికి చేరుకుని మంత్రి వివేక్ వెంకటస్వామి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించడంతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు వారిని సిద్ధం చేయాలనే లక్ష్యంతో మంత్రి వివేక్ వెంకటస్వామి చేపట్టిన జపాన్ పర్యటన ఎంతో ప్రాధాన్యత కలిగినదని అన్నారు. జపాన్‌లో అమలవుతున్న ఆధునిక సాంకేతిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి విధానాలు, పరిశ్రమలకు అనుగుణంగా యువతకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను అధ్యయనం చేయడం ద్వారా వాటిని తెలంగాణలోనూ అనుసంధానం చేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తెలంగాణ యువతలో ప్రతిభ, సామర్థ్యానికి కొదవ లేదని, వారికి సరైన నైపుణ్యం, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, అవకాశాలు అందిస్తే ప్రపంచ స్థాయిలో పోటీ పడి రాణించగలరని అన్నారు. యువతను కేవలం స్థానిక ఉపాధి అవకాశాలకే పరిమితం చేయకుండా అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లోని నైపుణ్యాభివృద్ధి విధానాలను అధ్యయనం చేసి తెలంగాణ యువతకు అందుబాటులోకి తీసుకురావడానికి మంత్రి వివేక్ వెంకటస్వామి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రంలోని యువతకు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి మరియు అంతర్జాతీయ అవకాశాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మాజీ జెడ్పిటిసి యాకూబ్ అలీ, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, జిల్లా కార్యదర్శి గోపతి బానేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గోపు రాజం, బత్తుల వేణు, నాయకులు బొడ్డుల ప్రేమ్ సాగర్, నక్క శ్రీనివాస్, కుమ్మరి సాయితేజ, కుర్మ సురేందర్, అందుగుల మల్లేష్, కనకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి ఎండ్రిన్ పార్టీ



**హైదరాబాద్,** : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ నిరుద్యోగ యువతను తట్టిలేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి, రాజకీయ హామీల ఉల్లంఘనకు నిరసనగా తెలంగాణ నిరుద్యోగ జేఏసీ, పోలీస్ జేఏసీ నేతలు ఏకమై 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' పేరుతో కొత్త రాజకీయ వేదికను ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్యల సమగ్ర పరిష్కారమే అజెండాగా రూపుదిద్దుకున్న ఈ నిర్ణయం, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ సంచలనాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే ప్రధాన కారణమని నిరుద్యోగ నాయకులు స్పష్టం చేశారు. "మీరు ఒర్లినా, పొర్లుదండాలు పెట్టినా.. ఎండ్రిన్ తాగి బావిలో దూకినా పోలీస్ ఉద్యోగాలు పెంచడం సాధ్యం కాదు" అంటూ సీఎం చేసిన కామెంట్స్ నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిల్చాయి. దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువత ఆవేదనను ఎద్దేవా చేసేలా ఉన్న ఈ వ్యాఖ్యలకు నిరసనగానే, ఆ పదాలనే ప్రత్యర్థులపై వ్యంగ్యాస్త్రంగా మలచి 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ'కి పురుడుపోశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ గొంతును చట్టసభలు, రాజకీయ వేదికలపై వినిపించడమే ఈ నూతన వేదిక లక్ష్యమని ప్రతినిధులు వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను కూడా పెట్టారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత గడువులోగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన యువత కోసం 20 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్ -3, గ్రూప్-4 నియామక ప్రక్రియను ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేకుండా పారదర్శకంగా వేగవంతం చేయాని డిమాండ్ చేశారు. పార్టీ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ వద్ద పూ ర్తి చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేటలో భారీ ఆవిర్భావ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విప్లవ పోరాటాల ప్రతీక మారోజు వీరన్న స్థూపం వద్ద తెలంగాణ ఎండ్రిన్ పార్టీ అధికారిక లోగోను ఆవిష్కరించి తొలి బహిరంగ సభ ద్వారా తమ బలాన్ని చాటుకోనున్నారు. ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాల్సిన రాజకీయం మరొకటి ఉంది. జాతీయ స్థాయిలో వెలిసిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా పూర్తి మద్దతు పలికారు. యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టేలా వయోపరిమితిని సడలించాలని కాంగ్రెస్ గళమెత్తి సర్వత్రా ప్రశంసలు అందుకుంది. కానీ, సొంత రాష్ట్రంలో గత 50 రోజులుగా నిరుద్యోగులు రోడ్డెక్కి పోరాడుతున్నా, వారి సమస్యలను పట్టించుకోకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య హక్కులు మాట్లాడే కాంగ్రెస్, స్థానికంగా నిరుద్యోగుల ఆవేదనను తృణీకరించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శిస్తున్నారుకాక్రోచ్ జనతా పార్టీ బాటలోనే 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' ఆవిర్భవించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఊహించని పెద్ద రాజకీయ తలనొప్పిగా మారింది. నిరుద్యోగుల తిరుగుబాటు కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ఎన్నికల క్షేత్రంలో ఓటు బ్యాంకును శాసించే స్థాయికి చేరితే అది అధికార కాంగ్రెస్‌కు సవాలుగా మారడం ఖాయం. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగుల సమగ్ర డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఈ 'ఎండ్రిన్' ఉద్యమ సెగలు రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# బీజేపికి పీకే భయం..?!



**పాట్నా,** : ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ కు పేరు ఉంది. కష్ట సమయాలలో వ్యూహాలు రచించి వాటిని అమలు చేసే వ్యక్తిగా ఆయన అందరికీ సుపరిచితుడే. ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహకర్త ఉద్యోగాన్ని పక్కన పెట్టి.. బీహార్ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆయనకు ఒక్క సీట్ కూడా రాలేదు. కనీసం చెప్పుకోదగిన స్థాయిలో ఓట్లు కూడా రాలేదు. దీంతో ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ కేవలం కొంత పరిధికి మాత్రమే పరిమితం తేలిపోయిందిప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలకు పనిచేస్తున్నారు. సైలెంట్ గా వర్క్ మొదలుపెట్టారు. అయితే ప్రశాంత్ కిషోర్ గురించి ఇప్పుడు మరోసారి జాతీయ మీడియాలో చర్చ మొదలైంది.. ముఖ్యంగా బీహార్ రాష్ట్రంలో అధికార భారతీయ జనతా పార్టీకి ప్రశాంత్ కిషోర్ వ్యవహార శైలి పంటి కింద రాయిలాగా మారింది. బీహార్ లోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రస్తుతం ఉపయోగ జరుగుతుంది. ఈ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీకి కంచుకోట లాగా ఉంది. ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన నితిన్ నబీన్ రాజ్యసభకు వెళ్లిపోయారు. ఆయన భారతీయ జనతా పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చింది. ఈ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పోటీ చేస్తున్నారు. ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని బలంగా నిర్ణయించుకున్నారు. ప్రచారాన్ని కూడా ముమ్మరంగా మొదలుపెట్టారు. ఈ నియోజకవర్గంలో నిశ్శబ్ద ఓటర్లను ప్రశాంత్ కిషోర్ నమ్ముకున్నారు. యువతను కూడా ఆకర్షిస్తున్నారు. నీట్ పేపర్ లీకేజీ గురించి పదే పదే ప్రస్తావిస్తున్నారు. ప్రజల్లో ఉన్న నిశ్శబ్దమైన ఆగ్రహాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రశాంత్ కిషోర్ గట్టి పట్టుదలతో ఉన్నారు. ఈ ఉప ఎన్నికను భారతీయ జనతా పార్టీ ఏమాత్రం సులభంగా తీసుకోవడం లేదు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సొంత సెగ్మెంట్ కావడంతో.. బిజెపి ఇక్కడ ఎలాగైనా గెలవాలని భావిస్తుంది. పైగా ఇక్కడ నీరజ్ కుమార్ అనే యువ నాయకుడిని పోటీలో పెట్టింది. కేవలం నితిన్ మాత్రమే కాకుండా బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి.. కీలక నాయకులు రవిశంకర్ ప్రసాద్.. మనోజ్ తివారి.. పవన్ సింగ్.. చిరాగ్ పాశ్వాన్ వంటి వారంతా ఎన్నికల ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. వీరంతా కూడా బిజెపి అభ్యర్థి కోసం గట్టిగా కృషి చేస్తున్నారు. అటు ప్రశాంత్ కిషోర్.. ఇటు నీరజ్ మధ్య భీకరమైన పోటీ ఉన్న నేపథ్యంలో బీహార్లో ప్రధాన ప్రతిపక్షం రాష్ట్రీయ జనతాదళ్ కూడా రంగంలోకి దిగింది. పటిష్టమైన వ్యూహాలను అమలు చేస్తోంది. ఇక్కడ ఆర్జెడి అభ్యర్థిగా రేఖ గుప్త పోటీలో ఉన్నారు. ఆమె ప్రజల సమస్యలను పదే పదే ప్రస్తావిస్తున్నారు. డ్రైనేజీ సమస్య.. రోడ్ల దుస్థితి.. మౌలిక వసతులు లేకపోవడం.. నిరుద్యోగం వంటి సమస్యలను పదేపదే ప్రస్తావిస్తున్నారు. రేఖ తరపున తేజస్వి యాదవ్ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ విధానాల మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఒకవేళ ప్రశాంత్ కిషోర్ భారతీయ జనతా పార్టీ వైపు ఉండే ఓటర్లను తన వైపు తిప్పుకోగలిగితే.. తమకు ప్రయోజనం లభిస్తుందని ఆర్జెడి భావిస్తోంది. పాట్నాకు దగ్గరగా ఉండే బాంకి పూర్ నియోజకవర్గాన్ని మామూలుగా చూడకూడదు. ఇది ప్రశాంత్ కిషోర్ రాజకీయ అస్థిత్వానికి.. బిజెపి జాతీయ అధ్యక్షుడి పరువుకి.. తేజస్వి యాదవ్ రాజకీయ భవితవ్యానికి సంబంధించింది.. అందువల్లే ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జాతీయస్థాయిని ఆకర్షిస్తోంది.

# భారీగా పెరిగిన బియ్యం ధరలు




**హైదరాబాద్:** తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితికి ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు ఒక కారణమైతే,.. ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం మరో ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం.. మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి. అదే కాలంలో తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా.. ఇది దేశ సగటుతో పోలిస్తే దాదాపు రూ.10 ఎక్కువ. ప్రముఖ రకాల సన్నబియ్యం ధరలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎల్‌నినో ప్రభావంతో పంటపై ఆందోళనలు నెలకొనడంతో ధరలు పెరిగాయని చెప్పారు. రానున్న నెలల్లో పంట బాగా వస్తే ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. అయితే ధరల పెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం బాగానే ఉన్నందున సరఫరాలో పెద్ద అంతరాయం లేదన్నారు. అయినప్పటికీ ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొందించిన పాలసీ పత్రం ప్రకారం.. భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు, ఎరువులు-ఇంధన వ్యయాల పెరుగుదల, ఆసియా దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. పాలసీ పత్రంలో మూడు రకాల పరిస్థితులను ప్రస్తావించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న రోజుల్లో బియ్యం ధరలు అకస్మాత్తుగా ఎగబాకే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హెచ్చరించింది. ప్రస్తుతానికి మార్కెట్‌లో ధాన్యపు నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో ఏర్పడే వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బియ్యం వ్యాపారాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని తాజా పాలసీ పత్రంలో స్పష్టం చేశారు. సెంటర్ ఫౌండింగ్ డైరెక్టర్ సమరేందు మొహంతి, పీజేటీఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. ఆసియాలోని ప్రధాన వరి సాగు ప్రాంతాలపై ఎల్ నినో ప్రభావం పడితే, దిగుమతి చేసుకునే దేశాలు ముందుగానే నిల్వలు పెంచుకోవడానికి మొగ్గు చూపుతాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. ఉత్పత్తి స్థిరంగా ఉండి, ప్రభుత్వాలు ఎగుమతి ఆంక్షలు విధించకపోతే, ఆందోళన కొనుగోళ్లు లేకపోతే ధరలు కేవలం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెరుగుతాయన్నారు. మధ్యస్థ ఉత్పత్తి నష్టాలు, ఆగ్నేయాసియా దేశాలు ముందు జాగ్రత్త చర్యగా నిల్వలు పెంచుకోవడం వల్ల ధరలు 30 నుంచి 50 శాతం వరకు ఎగిసే అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన ఉత్పత్తి నష్టాలు, విస్తృతమైన ఎగుమతి నిషేధాలు, పానిక్ బైయింగ్ చోటు చేసుకుంటే మాత్రం గ్లోబల్ మార్కెట్‌లో బియ్యం ధరలు ఇప్పుడున్న ధరలకు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రపంచ బియ్యం మార్కెట్‌ను స్థిరీకరించడంలో భారత్ పాత్ర అత్యంత కీలమని అధ్యయనం స్పష్టం చేసింది. ఉత్పత్తి, ఎగుమతులు, ప్రభుత్వ ఆహార ధాన్యాల నిల్వల్లో భారత్ అగ్రగామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయితే, దేశీయ అవసరాలరీత్యా భారత్ మళ్లీ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తే.. అది అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను మరింత వేగవంతం చేస్తుందని హెచ్చరించారు. ఎలాంటి సంక్షోభాలనైనా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం, పారదర్శకమైన వాణిజ్య విధానాలు, ఎప్పటికప్పుడు సరైన మార్కెట్ సమాచారం అందుబాటులో ఉండటం చాలా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతున్న తరుణంలో ఇప్పుడు బియ్యం ధరలు కూడా పెరిగితే సామాన్యుల జీవనం కష్టతరమవుతుందని అంటున్నారు. ఇలా అయితే జీవించటం కష్టమేనని అంటున్నారు. పంట ఉత్పత్తి సాధారణంగా ఉండి, భారీ కొనుగోళ్లు జరగకపోతే ధరలు 10-20 శాతం వరకు మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. అయితే ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్న పరిస్థితిలో.. మోస్తరు దిగుబడి తగ్గుదల, నిల్వల పెరుగుదల కారణంగా ధరలు 30-50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ ఎగుమతి ఆంక్షలు, భయంతో భారీ కొనుగోళ్లు జరిగితే ప్రపంచ బియ్యం ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రానున్న ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో వస్తే బియ్యం ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం కొనసాగడం, నిల్వలు పెరగడం వంటి అంశాలు కొనసాగితే వినియోగదారులపై ధరల భారం మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# 21 ఏళ్ల లిమిట్ పై పెరుగుతున్న మద్దతు



**హైదరాబాద్,** : ప్రజాస్వామ్య వ్యవస్థలో వయోపరిమితి అంశం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు ప్రస్తుతమున్న కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త సంచలనాన్ని రేపింది. ఈ అంశంపై తెలంగాణ అసెంబ్లీలో త్వరలోనే ఒక అధికారిక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఆయన స్పష్టం చేశారు. నేటి యువతలో ఆలోచనా పరిపక్వత పెరిగిందని, దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న యువత చట్టసభల్లో తమ వాయిస్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నది రేవంత్ రెడ్డి ప్రధాన వాదన. ఈ ప్రతిపాదనకు పార్టీల సరిహద్దులు దాటి మద్దతు లభించడం విశేషం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రేవంత్ రెడ్డి ఆలోచనను బహిరంగంగా ఆహ్వానించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉన్న ప్రతి యువకుడికీ రాజ్యాంగం, సమాజంలో మార్పులు, ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే చైతన్యం ఉన్న 21 ఏళ్ల యువతకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఇప్పటికే పలు అభివృద్ధి చెందిన దేశాలు 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తున్న విషయాన్ని కూడా నేతలు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో భాగంగా, త్వరలోనే 'ఇండియా' కూటమి భాగస్వామ్య

పక్షాలతో కూడా దీనిపై చర్చించి ఒక ఉమ్మడి నిర్ణయానికి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మనం, రాజ్యాంగపరంగా 21 ఏళ్లకు చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదనే ప్రశ్నకు ఇప్పుడు బలం చేకూరుతోంది. అయితే, కేవలం డిజిటల్ చైతన్యం సరిపోతుందా లేదా రాజకీయ పరిణతి అనుభవంతోనే వస్తుందా అనే కోణంలో రాజ్యాంగ నిపుణులు, పార్లమెంటేరియన్లు ఈ అంశాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటారో వేచి చూడాలి. ఏది ఏమైనా, 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు వయోపరిమితిని తగ్గించాలనే ఈ డిమాండ్ రాబోయే రోజుల్లో భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తొట్టెల బుట్టలకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, : బోనాల ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధమైన పండుగలలో ఒకటి. ఈ పండుగలో అమ్మవారికి బోనం సమర్పించడం ఎంతో ముఖ్యమైన ఘట్టం. అయితే, ఈ ఉత్సవాల్లో తొట్టెల సమర్పణ కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగి ఉంది. భక్తులు తమ మొక్కులు నెరవేరాలని, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యం కోసం అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. ఈ సందర్భంగా, భక్తుల అభిరుచి మరియు మొక్కుల ప్రకారం, తొట్టెల పరిమాణం మారుతుంది. కొందరు చిన్న తొట్టెలను సమర్పిస్తుంటే, మరికొందరు భారీ, ప్రత్యేకంగా తయారు చేసిన తొట్టెలను సమర్పించడం బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఈ తొట్టెల తయారీకి సంబంధించిన కళ, కార్వాన్, పురానాపూల్ ప్రాంతాల్లోని కొన్ని కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా మారింది. తాత ముత్తాతల కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయ వృత్తిని నమ్ముకుని నేటికీ అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ తొట్టెలను వెదురు, రంగురంగుల కాగితాలు, అలంకరణ సామగ్రితో చేతిపనిగా రూపొందించడం జరుగుతుంది. ప్రతి ఏడాది, భక్తుల నుంచి ఈ తొట్టెలకు భారీ డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ కారణంగా, తొట్టెల ధరలు కూడా విభిన్నంగా ఉంటాయి. సాధారణ తొట్టెల ధరలు రూ.500 నుంచి ప్రారంభమవుతుండగా, భారీ బహుళ అంతస్తుల తొట్టెల ధరలు రూ.2 లక్షల వరకు చేరుకుంటున్నాయి. ఈ ధరలు, తయారీకి ఉపయోగించే సామగ్రి, అలంకరణ మరియు పరిమాణం ఆధారంగా మారుతుంటాయి. బోనాల ఉత్సవాల్లో తొట్టెల తయారీకి సంబంధించిన ఈ కళ, కేవలం ఆర్థిక వనరులే కాకుండా, సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి, యువతను ప్రోత్సహించడం,



ఈ కళను నేర్పించడం అత్యంత అవసరం. ఈ విధంగా, భవిష్యత్తులో కూడా ఈ కళను కొనసాగించడానికి వీలు కల్పించవచ్చు. బోనాల ఉత్సవాలు, తెలంగాణ సంస్కృతిలో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, ఈ ఉత్సవాల్లో తొట్టెల తయారీకి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మన సంప్రదాయాలను మరింత బలపరిచే అవకాశం ఉంది. ఈ ఉత్సవాల్లో, తొట్టెల తయారీకి సంబంధించిన కుటుంబాలు, తమ కళను ప్రదర్శించడానికి, తమ ఉత్పత్తులను విక్రయించడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాయి. ఈ సమయంలో, భక్తులు తమ ఇష్టానికి అనుగుణంగా తొట్టెలను ఎంచుకుంటారు. ఈ విధంగా, బోనాల ఉత్సవాలు, కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాకుండా, ఆర్థికంగా కూడా కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ ఉత్సవాలు, తెలంగాణలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ, ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచుతున్నాయి. ఈ ఉత్సవాల ద్వారా, మన సంప్రదాయాలను, కళలను, మరియు సంస్కృతిని పునరుద్ధరించడానికి, ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.


# తక్కువ ఖర్చుతో తాత్కాలిక రక్షణనిచ్చే 'షార్ట్-టర్మ్' బీమా




బీమా అనగానే ఏళ్ల పాటు చెల్లించాల్సిన ప్రీమియంలు, కఠినమైన నిబంధనలే గుర్తుకొస్తాయి. అయితే, మారిన వ్యాపార, ఆర్థిక అవసరాలకు తగ్గట్టుగా 'షార్ట్ టర్మ్ ఇన్సూరెన్స్' మంచి ప్రత్యామ్నాయంగా మారుతోంది. ముఖ్యంగా తాత్కాలిక పరిస్థితులను ఎదుర్కోవడానికి ఒకటి నుంచి ఐదు సంవత్సరాల కాలపరిమితితో వచ్చే 'షార్ట్ టర్మ్ ఇన్సూరెన్స్' ఒక అద్భుతమైన ఆర్థిక వ్యూహంగా ఉపయోగపడుతోంది.

సుదీర్ఘకాలం పాటు భారీ ప్రీమియంల భారం మోయాల్సిన అవసరం లేకుండానే.. ప్రయాణాలు, ఆరోగ్యం, ఆటోమొబైల్ లేదా వ్యాపార ప్రాజెక్టులకు సంబంధించి తక్షణమే ఎదురయ్యే నష్టాల నుండి ఇది పక్కా ఆర్థిక రక్షణను అందిస్తుంది. మారే పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఉండటం వల్ల వ్యక్తులతో పాటు వ్యాపార సంస్థలకు ఇది సరైన ఆప్షన్‌గా మారుతోంది. సాంప్రదాయ లాంగ్-టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలతో పోలిస్తే షార్ట్-టర్మ్ బీమా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. అంతేకాకుండా తక్కువ ఖర్చుతో లభిస్తుంది. కవరేజ్ కాలం పరిమితంగా ఉండటం వల్ల ప్రీమియం ధరలు తక్కువగా ఉంటాయి, దీనివల్ల జేబుకు చిల్లు పడకుండానే అనుకున్న సమయానికి రిస్క్ కవరేజ్ లభిస్తుంది. అంతేకాకుండా, ఈ పాలసీల దరఖాస్తు, క్లెయిమ్ ప్రక్రియలు చాలా వేగంగా, తక్కువ పేపర్ వర్క్‌తో పూర్తవుతాయి. చివరి నిమిషంలో అనుకోకుండా వచ్చే ప్రయాణాలు లేదా స్వల్పకాల బిజినెస్ ప్రాజెక్ట్‌లకు తక్షణ భరోసా ఇవ్వడంలో ఇవి ముందుంటాయి. వ్యాపారంలో లేదా వ్యక్తిగత జీవితంలో అద్దె కార్లు, ఈవెంట్ల నిర్వహణ, కాంట్రాక్ట్ ప్రాజెక్ట్‌ల వంటి తాత్కాలిక బాధ్యతలు ఉన్నప్పుడు ఈ పాలసీలు క్లిష్టమైన రిస్క్‌లను సమర్థవంతంగా మేనేజ్ చేస్తాయి. శాశ్వత కవరేజ్ అవసరం లేని చోట, ఎంత కాలానికి రక్షణ కావాలో అంత కాలానికే చెల్లించే వెసులుబాటు ఇందులో ఉంటుంది. నియమ నిబంధనలు కూడా చాలా సూటిగా, స్పష్టంగా ఉండటంతో పాలసీదారులు తమకు లభించే రక్షణను సులభంగా అర్థం చేసుకోవచ్చు. లైఫ్ ఇన్సూరెన్స్ విభాగంలో కూడా ఈ షార్ట్-టర్మ్ బీమా పథకాలు అనేక ప్రయోజనాలను అందిస్తున్నాయి.

## తగ్గిన చమురు ధరలు.. ఆర్థిక వ్యవస్థపై ప్రభావం




అమెరికా, ఇరాన్‌లు వరుసగా రెండో రోజు కూడా పర్షియన్ గల్ఫ్‌లో కొత్త సైనిక దాడులను నివారించడంతో, ఆదివారం ఉదయం ట్రేడింగ్‌లో ప్రపంచ చమురు ధరలు భారీగా పడిపోయాయి. ఈ తాత్కాలిక ఘర్షణల విరామం, ప్రపంచ ముడి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందనే తక్షణ ఆందోళనలను తగ్గించింది. గత వారం చమురు ధరలు రెండు నెలల గరిష్ఠ స్థాయికి చేరిన నేపథ్యంలో, దీంతో వ్యాపారులు లాభాలను స్వీకరించడానికి ఇది దారితీసింది. మార్కెట్లు తిరిగి తెరుచుకున్న తర్వాత, ఉదయం ట్రేడింగ్‌లో ప్రపంచ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ 4.9 శాతం పడిపోయి బ్యారెల్‌కు 92.02 డాలర్లకు చేరింది. శుక్రవారం నాడే ఈ ప్రమాణం 3.9 శాతం పడిపోయిన తర్వాత ఈ తగ్గుదల చోటుచేసుకుంది. గత వారం, బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 102 డాలర్ల మార్కును క్లుప్తంగా దాటింది. ఇది మే నెల తర్వాత దాని అత్యధిక స్థాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తీవ్రంగా దెబ్బతీసే విస్తృత ప్రాంతీయ సంఘర్షణ భయాలను పెంచడంతో, ఈ ప్రమాణం ఈ నెల ప్రారంభంలోని స్థాయిల నుండి దాదాపు 30 డాలర్లు పెరిగింది. మధ్యప్రాచ్య సంఘర్షణ చమురు ధరలను పెంచింది మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న సైనిక ఉద్రిక్తతల కారణంగా ఈ నెల మొత్తం చమురు ధరలు అస్థిరంగా ఉన్నాయి. ఇరాన్‌తో పూర్తిస్థాయి సంఘర్షణ చెలరేగితే, ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఇంధన కారిడార్లలో ఒకదాని నుండి ముడి చమురు రవాణా గణనీయంగా ప్రభావితం కావచ్చని పెట్టుబడిదారులు భయపడ్డారు. ఇరాన్ తీరప్రాంతంలో వ్యూహాత్మకంగా ముఖ్యమైన జలమార్గమైన హోర్ముజ్ (ఊనీతీఎబీళి) జలసంధి మార్కెట్‌కు అతిపెద్ద ఆందోళనగా ఉంది. ప్రపంచ చమురు ఎగుమతుల్లో దాదాపు ఐదవ వంతు, ప్రపంచ మార్కెట్లకు చేరడానికి ముందు సాధారణంగా ఈ ఇరుకైన మార్గం గుండానే వెళుతుంది. ఫిబ్రవరి చివరిలో అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి నుండి ఈ మార్గంలో నౌకా రవాణా కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి, దీంతో సరఫరాకు దీర్ఘకాలిక అంతరాయాలు ఏర్పడతాయనే ఆందోళనలు పెరిగాయి. అనేక చమురు ఉత్పత్తి దేశాలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రవాణాను మళ్లించడానికి ప్రయత్నించినప్పటికీ, ఆ ఎంపికలు కూడా ఒత్తిడికి గురయ్యాయి. గత వారం, ఎర్ర సముద్ర మార్గాన్ని ఉపయోగించే సౌదీ చమురు ట్యాంకర్లపై దాడి జరిగినట్లు సమాచారం, ఇది ప్రపంచ ఇంధన రవాణాకు పెరుగుతున్న ప్రమాదాలను ఎత్తి చూపుతోంది. సరఫరా లభ్యత తగ్గడం సాధారణంగా ముడి చమురు ధరలను పెంచుతుంది, దీని ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఖర్చులు మరియు రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇంధన ధరలు మరియు ద్రవ్యోల్బణం ప్రధాన ఆందోళనలుగా మిగిలి ఉన్నాయి ఇటీవలి ముడి చమురు ధరల పెరుగుదల ఇప్పటికే ఇంధన ధరలపై ప్రభావం చూపడం ప్రారంభించింది. మోటార్ క్లబ్ ००० ప్రకారం, యునైటెడ్ స్టేట్స్‌లో సాధారణ పెట్రోల్ సగటు ధర ఆదివారం నాడు గ్యాలన్‌కు 4.11 డాలర్లుగా ఉంది, ఇది నెల రోజుల క్రితం 3.90 డాలర్లు మరియు గత సంవత్సరం ఇదే కాలంలో 3.15 డాలర్లుగా ఉంది. నిలకడగా అధిక చమురు ధరలు ప్రపంచవ్యాప్తంగా వస్తువుల రవాణా వ్యయాన్ని పెంచుతాయని, కిరాణా సామాగ్రి నుండి వినియోగ వస్తువుల వరకు ఉత్పత్తులను మరింత ఖరీదైనవిగా చేస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్‌తో కొనసాగుతున్న సంఘర్షణ వినియోగదారుల విశ్వాసాన్ని బలహీనపరిచినప్పటికీ, అమెరికా ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తూనే ఉన్న సమయంలో ఇది సంభవించింది. చమురు ధరల పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సాధించిన పురోగతికి కూడా అంతరాయం కలిగించింది. ద్రవ్యోల్బణం ఊహించిన దానికంటే వేగంగా తగ్గుతున్న సంకేతాలు చూపిన తర్వాత, ఇంధన ధరలపై మళ్లీ తలెత్తిన ఒత్తిళ్లు పెట్టుబడిదారులలో మరోసారి ఆందోళనలను రేకెత్తించాయి.

## 'యూజర్‌నేమ్' వెరీ డేంజర్.. దేశ భద్రతకే సవాల్




ఆధునిక డిజిటల్ కమ్యూనికేషన్ రంగంలో అగ్రగామిగా ఉన్న వాట్సాప్.. వినియోగదారుల వ్యక్తిగత భద్రతను, ప్రైవసీని మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో 'యూజర్ నేమ్' అనే ఫీచర్‌ను తెరపైకి తీసుకొస్తోంది. ఫోన్ నంబర్ వెల్లడించాల్సిన అవసరం లేకుండా కేవలం ఒక అనామక ఐడెంటిటీతో ఇతరులతో చాట్ చేసుకునే వీలు కల్పించడం పైకి స్వాగతించదగ్గ పరిణామంగానే కనిపిస్తోంది. అయితే.. భారతదేశం వంటి అత్యధిక జనాభా, విభిన్న సామాజిక సమీకరణాలు కలిగిన దేశంలో ఈ సాంకేతిక మార్పు కేవలం ఒక సౌకర్యంగా మిగిలిపోదు. ఇప్పటికే నిత్యజీవితంలో ఒక అత్యంత నమ్మకమైన ప్రామాణిక సమాచార వేదికగా రూపాంతరం చెందిన ఈ ప్లాట్‌ఫామ్‌లో యూజర్ నేమ్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఊహించని సామాజిక, ఆర్థిక, జాతీయ భద్రతా సంక్షోభాలు తలెత్తే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారిక గుర్తింపు లేకపోయే అవకాశం నేరగాళ్లకు ఒక రక్షణ కవచంగా మారితే, అది ఎలాంటి తీవ్ర పరిణామాలకు దారితీస్తుందో ఊహించడమే కష్టం. యూజర్ నేమ్ ఫీచర్ వల్ల తలెత్తే అతిపెద్ద ముప్పు దేశ భద్రత, సమగ్రతకు సంబంధించింది.

సరిహద్దుల అవతల ఉన్న శత్రు దేశాల ఇంటెలిజెన్స్ విభాగాలు లేదా ఉగ్రవాద సంస్థలు దేశంలో అలజడులు సృష్టించడానికి ఈ ఫీచర్‌ను పూర్తి స్థాయిలో వాడుకునే అవకాశం ఉంది.

సైనిక దళాలు, రక్షణ శాఖ లేదా ప్రజల్లో అత్యంత నమ్మకమైన ప్రధాన వార్తా సంస్థల పేర్లతో నకిలీ యూజర్ నేమ్స్ సృష్టించి, అంతర్గత భద్రతను దెబ్బతీసే తప్పుడు ప్రచారాలను క్షణాల్లో వైరల్ చేయవచ్చు. యుద్ధ సమయాల్లో లేదా అంతర్గత ఘర్షణల సమయంలో ఇలాంటి అకౌంట్ల ద్వారా వచ్చే ఫేక్ న్యూస్ ప్రజల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తించడం అత్యంత సహజం. ఆ ఒక్క మెసేజ్ వల్ల దేశంలో ఎంతటి అరాచకాలైనా జరుగవచ్చు. దీనికి తోడు, టెర్రర్ ఫైనాన్సింగ్ లేదా హ్యాకింగ్ లింకుల ద్వారా నిధులు వసూలు చేయడానికి కూడా ఈ యూజర్ నేమ్స్ వేదికలుగా మారవచ్చు. క్రిప్టోకరెన్సీ రూపంలోనో లేదా ఇతర డిజిటల్ మార్గాల్లోనో దేశం దాటిపోయే ఈ నిధుల మూలాలను కనిపెట్టడం నిఘా వర్గాలకు సైతం సవాలుగా మారుతుంది. భారతదేశంలో వాట్సాప్ గ్రూపులు, చాట్‌లకు సమాజంలోనూ, చట్టపరంగానూ ప్రాథమిక విశ్వసనీయత ఉంది. ఒక వ్యక్తి ఫోన్ నంబర్ ఆధారంగా అకౌంట్ నడుస్తుంది కాబట్టి, అందులో వచ్చే సమాచారాన్ని సాధారణంగా ప్రజలు నిజమని నమ్ముతారు. కానీ యూజర్ నేమ్ ఫీచర్ అందుబాటులోకి వస్తే, ఈ నమ్మకమే బాధితుల పాలిట శాపంగా మారే అవకాశం ఉంది. సమాజంలో ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు, మహిళలు లేదా వ్యాపారవేత్తల ఫొటోలను దొంగిలించి, వారి పేరును పోలిన యూజర్ నేమ్‌లతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించడం అత్యంత సులభతరంగా మారుతుంది.

ఇలాంటి నకిలీ ఖాతాల ద్వారా అడల్ట్ కంటెంట్‌ను వ్యాప్తి చేయడం, అసభ్యకర చాటింగ్‌లు జరపడం ద్వారా అసలు వ్యక్తి ప్రమేయం లేకుండానే వారి క్యారెక్టర్‌ను పూర్తిగా డ్యామేజ్ చేయవచ్చు. ఈ చాట్‌ల తాలూకు స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయినప్పుడు, బాధితుడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో అధికారిక గుర్తింపు లేకపోయే అవకాశం ఎక్కువ కాబట్టి అక్కడ జరిగే విషయాలను సమాజం అంతగా ప్రామాణికంగా తీసుకోదు.. కానీ, వాట్సాప్‌లో జరిగే ఇంపర్సనేషన్ (ఒకరి పేరుతో మరొకరు చేసే మోసం) తీవ్రమైన మానసిక క్షోభకు, సామాజిక బహిష్కరణలకే కాకుండా ఆత్మహత్యల వంటి దారుణాలకు దారితీసే ప్రమాదం ఉంది.

## వాహనదారులకు గుడ్ న్యూస్....




అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా నెలకొన్న ఇంధన సంక్షోభం వేళ.. భారీగా పెట్రోల్ రేట్లను పెంచిన నయారా ఎనర్జీ సంస్థ తమ కష్టమర్లకు శుభావార్తను అందించింది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఇంధన రిటైలర్ సంస్థ వాహనదారులకు భారీ ఊరటనిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు (అతీబీటవ ాతిశ్రీ) ధరలు గణనీయంగా తగ్గడంతో దేశవ్యాప్తంగా తమ బంకుల్లో ఇంధన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. ఇందులో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ. 5, అలాగే లీటర్ డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. దేశవ్యాప్తంగా 7,000 కంటే ఎక్కువ పెట్రోల్ పంపుల నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న నయారా ఎనర్జీ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వచ్చింది. ఒకవైపు ప్రైవేట్ రంగ చమురు సంస్థ నయారా రేట్లను తగ్గించినప్పటికీ.. దేశంలో మెజారిటీ మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వ రంగ చమురు సంస్థలైన
ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌లు మాత్రం ధరలను యథాతథంగా ఉంచాయి. ప్రైవేట్ బంకుల్లో ఇంధనం చౌకగా లభిస్తుండటంతో, ప్రభుత్వ రంగ సంస్థలు కూడా తక్షణమే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని దేశవ్యాప్తంగా వాహనదారులు, రవాణా రంగ ప్రతినిధులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు కూడా ధరలు తగ్గిస్తే సామాన్యులకు మరింత మేలు జరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


## డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు భారీ డిమాండ్



దేశంలో పెళ్లిళ్ల తీరు వేగంగా మారుతోంది. భారీ అతిథుల జాబితా, ఆర్భాట వేడుకల కంటే కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ప్రత్యేక అనుభవాన్ని ఆస్వాదించే 'డెస్టినేషన్ వెడ్డింగ్'ల వైపు ఎక్కువమంది మొగ్గు చూపుతున్నారు. వెడ్‌మీగూడ్ విడుదల చేసిన 'డెస్టినేషన్ వెడ్డింగ్ రిపోర్ట్ 2026' ప్రకారం, ప్రస్తుతం దేశంలోని మొత్తం పెళ్లిళ్లలో దాదాపు నాలుగింట ఒక వంతు డెస్టినేషన్ వెడ్డింగ్‌లే ఉండగా, 2028 నాటికి ఈ వాటా 30–32 శాతానికి చేరే అవకాశం ఉంది. డెస్టినేషన్ వెడ్డింగ్‌ల సగటు బడ్జెట్ కూడా ఏడాదిలో 8 శాతం పెరిగి రూ. 58 లక్షలకు చేరుకుంది. ఇంటర్నేషనల్ డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు సగటు ఖర్చు రూ. 1.5 కోట్లకు పైగానే ఉంది.

ప్రస్తుతం 42 శాతం మంది భారీ వేడుకల కంటే చిన్న కార్యక్రమాలనే ఇష్టపడుతున్నారు. అతిథులకు ప్రత్యేక ఆహారం, వెల్‌నెస్ యాక్టివిటీలు, ఎక్కువ రోజుల వేడుకలు వంటి అంశాలకు ప్రాధాన్యం పెరగడంతో, డెస్టినేషన్ వెడ్డింగ్‌ల సగటు వ్యవధి 2020కి ముందు 1.8 రోజుల నుంచి ఇప్పుడు 3.2 రోజులకు పెరిగింది. రానున్న సంవత్సరాల్లో ఆసియా దేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు డిమాండ్ మరింత పెరిగే అవకాశముందని, వ్యక్తిగత అనుభవాలు, లగ్జరీ ప్రయాణం, ప్రత్యేక వేడుకలకే భారతీయ జంటలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు నివేదిక పేర్కొంది.

## నేపాల్‌లో రూ. 200, రూ. 500 నోట్లు చెల్లుతాయి



దాదాపు పదేళ్ల తర్వాత భారతీయ కరెన్సీపై నేపాల్ కీలక నిర్ణయం ప్రకటించింది. ఇకపై భారతీయులు, నేపాలీ పౌరులు ఒక్కొక్కరు గరిష్టంగా రూ. 25,000 విలువైన రూ. 200, రూ. 500 భారతీయ నోట్లను నేపాల్‌లోకి తీసుకెళ్లవచ్చు, అక్కడి నుంచి తీసుకురావచ్చు. 2016 నవంబర్ 9 తర్వాత జారీ చేసిన వాటికి అనుమతి ఉంటుంది. 2016లో మనదేశంలో పెద్ద నోట్ల రద్దు తర్వాత నేపాల్ రూ. 100 కంటే ఎక్కువ విలువైన భారత కరెన్సీపై నిషేధం విధించింది. తాజా నిర్ణయంతో ఆ ఆంక్షలకు కొంతమేర సడలింపు లభించింది. అయితే పాత డిజైన్‌లోని రూ. 500, రూ. 1,000 నోట్లు ఇప్పటికీ చెల్లవు. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ఆర్‌బీ) ఈ నిబంధనలను మరోసారి స్పష్టం చేస్తూ, నేపాలీ పౌరులు భారత్ మినహా ఇతర దేశాల నుంచి భారతీయ కరెన్సీ తీసుకురావద్దని, అలాగే భారత్ తప్ప వేరే దేశాలకు తీసుకెళ్లరాదని తెలిపింది. ఈ నిర్ణయం వల్ల భారత్?నేపాల్ మధ్య పర్యాటకం, సరిహద్దు వాణిజ్యం, ప్రజల రాకపోకలు మరింత సులభం కానున్నాయి. ఇకపై భారతీయులు, నేపాలీ పౌరులు ఒక్కొక్కరు గరిష్టంగా రూ. 25,000 విలువైన రూ. 200, రూ. 500 భారతీయ నోట్లను నేపాల్‌లోకి తీసుకెళ్లవచ్చు, అక్కడి నుంచి తీసుకురావచ్చు. 2016 నవంబర్ 9 తర్వాత జారీ చేసిన వాటికి అనుమతి ఉంటుంది. 2016లో మనదేశంలో పెద్ద నోట్ల రద్దు తర్వాత నేపాల్ రూ. 100 కంటే ఎక్కువ విలువైన భారత కరెన్సీపై నిషేధం విధించింది. ముఖ్యంగా భారత్‌కు తరచూ వచ్చే నేపాలీ పౌరులు, నేపాల్‌కు వెళ్లే భారతీయ పర్యాటకులు, చిన్న వ్యాపారులకు ఇది అతిపెద్ద ఊరటగా మారనుంది.

# ఉత్తాంధ్ర అభివృద్ధికి రన్ వే

**విజయనగరం:** పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

భోగాపురం ఎయిర్‌పోర్టును ఉత్తరాంధ్రకు మణిహారం= చంద్రబాబు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను



కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

చేసే పనితోనే సమాధానం

ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వ్యాఖ్య

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితమైన చారిత్రాత్మక ఘట్టంతో ఇప్పుడు ప్రపంచం మొత్తం ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. విమానాశ్రయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాల హేళనలకు తమ అభివృద్ధి పనులతోనే సమాధానమిచ్చామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం ఒక బలమైన సింహద్వారంలా నిలుస్తుందని, దీని ద్వారా రాబోయే రోజుల్లో వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. "ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని కేవలం ఎర్రబస్సులు మాత్రమే తిరిగే వెనుకబడిన ప్రాంతం అని కొందరు అవహేళన చేశారు. కానీ ఈ రోజు కళ్లు తెరిచి చూడండి.. ఎర్రబస్సులు తిరిగిన నేలపైనే అధునాతన ఎయిర్‌బస్సులు ల్యాండ్ అయ్యే స్థాయికి ఉత్తరాంధ్ర ఎదిగిందని నిరూపించాం" అని విమర్శకులకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అత్యంత వేగంగా ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వెల్లడించిన రామ్మోహన్‌నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంపై ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచం గర్వించే నాయకుడు ప్రధాని మోదీ నేతృత్వంలో 'వికసిత్ భారత్', ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 'విజన్ 2047' లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో పారిశ్రామికంగా, పర్యాటకంగా ఉత్తరాంధ్ర ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# క్యూర్ కు 28 శాతం మార్కులే

**హైదరాబాద్** : 70 ఏళ్ల చరిత్ర కలిగిన జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన 'క్యూర్' ముసాయిదా బిల్లు మహానగర పాలనా సంస్కరణల విషయంలో ఆశించిన స్థాయిలో లేదని విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. బెంగళూరు కేంద్రంగా పని చేసే పాలనా అధ్యయన సంస్థ 'జనాగ్రహ' నిర్వహించిన సమీక్షలో ఈ ముసాయిదాకు కేవలం 28 శాతం మార్కులే లభించాయి. పొరుగు రాష్ట్రమైన కర్ణాటక తీసుకొచ్చిన 'గ్రేటర్ బెంగళూరు అథారిటీ' (జీబీఏ చట్టం 2024) సాధించిన 38 శాతంతో పోలిస్తే.. హైదరాబాద్ కోసం ప్రతిపాదించిన ఈ బిల్లు సంస్కరణల పరంగా వెనుకబడి ఉందని సదరు అధ్యయనం ఎత్తిచూపింది. హైదరాబాద్ నగరాన్ని సమగ్రమైన ఏకైక అర్బన్ రీజియన్‌గా ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు ఒక అధికారిక ఏకీకృత వ్యవస్థ లేకపోవడమే ఈ బిల్లులోని ప్రధాన లోపంగా విశ్లేషణ పేర్కొంది. ప్రస్తుతం రవాణా, గృహ నిర్మాణం, మురుగునీటి పారుదల, భూ వినియోగం వంటి కీలకమైన బాధ్యతలను వివిధ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీలు ఎవరికి వారే స్వతంత్రంగా నిర్వహిస్తున్నాయని నివేదిక తెలిపింది. వేర్వేరు సంస్థల మధ్య అనుసంధానం లోపించడంతో నగర అభివృద్ధి ప్రణాళికలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయని స్పష్టం చేసింది. నగర పాలన సమర్థవంతంగా సాగాలంటే ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రజాప్రతినిధులకు సమస్యలను తక్షణమే పరిష్కరించే అసలైన అధికారాలు ఉండాలని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా మేయర్, కౌన్సిల్‌ల అధికారాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. నైబర్‌హుడ్ పరిధిలోని నిర్ణయాల్లో స్థానిక పౌరులకు భాగస్వామ్యం కల్పించేలా స్పష్టమైన నిబంధనలు చేర్చాలని సూచించారు. నగర పరిపాలనా వ్యవస్థను నిరంతరం జవాబుదారీగా ఉంచేందుకు స్వతంత్ర పర్యవేక్షణ, తనిఖీ యంత్రాంగాన్ని నెలకొల్పాలని పేర్కొన్నారు. మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ (ఎంపీసీ), హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉండే అత్యున్నత పాలనా మండలి విధుల మధ్య ఎలాంటి పునరావృతం లేకుండా స్పష్టమైన విభజన ఉండాలని పేర్కొన్నారు. బృహత్తర నగరాల నిర్వహణలో భారత దేశంలోనే హైదరాబాద్ ఒక మార్గదర్శక మహానగర పాలనా నమూనాగా ఎదిగేందుకు గొప్ప అవకాశం ఉందని జనాగ్రహ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ విశ్వనాథన్ అభిప్రాయ పడ్డారు. అత్యున్నత పాలనా మండలి సజావుగా పని చేసేందుకు ఒక పూర్తిస్థాయి సచివాలయాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే నగర ప్రాధాన్యతలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు హైదరాబాద్ వ్యవహారాల మంత్రి వంటి ప్రత్యేక రాజకీయ బాధ్యుడిని నియమించాలని ఆయన స్పష్టం చేశారు.

# మిడిల్ క్లాసు కష్టాలు...

**హైదరాబాద్** : ఒకటో తారీకు జీతం వస్తుంది. ఆ తర్వాత ఈఎంఐ కట్టాలి. క్రెడిట్ కార్డు బిల్లు కట్టాలి.. ఇంటి రెంట్ కట్టాలి. పిల్లల స్కూల్ ఫీజులు కట్టాలి. నెలవారి ఖర్చుకు ఎంతోకొంత ఎకౌంట్లో ఉంచుకోవాలి. ఇవన్నీ చేసిన తర్వాత ఏం మిగులుతుంది..జీతం ఆవగింజంత ఉంటే.. ఖర్చులు మామిడికాయ సైజులో ఉంది. ఇలాంటప్పుడు నాలుగు రాళ్లు వెనక వేయడం కాదు కదా.. కనీసం జీవితాన్ని ముందుకు సాగించడం కూడా కష్టమే. నచ్చినవి తినలేము. ఇష్టమైన వాటిని కొనుగోలు చేయలేము. బాగున్న వాటిని సొంతం చేసుకోలేము. ఊహల్లో బతకడం.. కష్టాలను తిట్టుకోవడం.. ఇదే మిడిల్ క్లాస్ జీవితం..మనదేశంలో పేదవాళ్లు ఒక అంచనాలో బతుకుతారు. డబ్బున్న వాళ్లు కూడా ఒక అంచనాలో బతుకుతారు. కానీ మిడిల్ క్లాస్ వాళ్ళు ఎటువంటి అంచనా వేసుకోలేరు. ఎందుకంటే వాళ్లకు ప్రతి విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఏవైనా నిర్ణయాలు తీసుకోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని.. ముందుగానే జాగ్రత్త పడతారు. జాగ్రత్తగా ఉన్నంత మాత్రాన ఖర్చులు ఆగవు కదా.ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జీవించే మిడిల్ క్లాస్ వాళ్లకు ప్రతిరోజు ఒక పజిల్ మాదిరిగానే ఉంటుంది. అక్కడ జీవించే మిడిల్ క్లాస్ ప్రజల కష్టాల మీద ఒక వ్యక్తి చేసిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది. ఈఎంఐ.. కిరాయిలు.. కుటుంబ ఖర్చులు.. వీటన్నింటికీ జీతం సరిపోక కనీసం మటన్ కూడా కొనుగోలు చేయడం కష్టమవుతుంది. జీవితంలో ఎటువంటి ఎదుగుదల లేకుండా..పెళ్లి జరిగిన తర్వాత.. పిల్లలు పుట్టిన తర్వాత.. వారి బాధ్యతల తోనే జీవితం సంకనాకి పోతుందని.. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి



చెప్పాడు. ఈ వీడియోను చాలామంది తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. తమది కూడా ఇటువంటి దుస్థితేనని వాపోతున్నారు. మా మనసులో ఉన్న బాధను మొత్తం వ్యక్తం చేశావని చాలామంది కామెంట్లు చేస్తున్నారు.గతంతో పోల్చి చూస్తే హైదరాబాద్ నగరంలో మిడిల్ క్లాస్ వల్ల కష్టాలు విపరీతంగా పెరిగిపోయాయి. అన్ని ఖర్చులు పెరిగిపోవడం.. వాటికి తగ్గట్టుగా వేతనాలు పెరగపోవడంతో చాలామంది ఆర్థికంగా కష్టాలు పడుతూనే ఉన్నారు. పెళ్లి.. పిల్లలు.. బాధ్యతలు.. ఇవన్నీ కళ్ళ ముందు కనిపిస్తుంటాయి కాబట్టి.. చాలామంది కష్టాలను పంటి కింద భరిస్తూ.. తమ ఇబ్బందులను తిట్టుకుంటూ జీవితాన్ని సాగిస్తుంటారు. ఎందుకంటే అంతకుమించి చేయడానికి మిడిల్ క్లాస్ వాళ్లకు అవకాశం లేదు.

# చిత్తూరు జిల్లా నగరి మండలంలో కలకలం రేపిన ఘటన...

**చిత్తూరు** : విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్ల తరబడి న్యాయ పోరాటం చేసిన ఓ కుటుంబంపై రౌడీ మూకలు మూకుమ్మడిగా దాడి చేశాయన్న ఆరోపణలు తీవ్ర సంచలనంగా మారాయి. కోర్టు ఆదేశాలు ఉన్నా అమలు చేయలేదని... అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో విద్యుత్ శాఖ అధికారులపై, పోలీసుల వ్యవహారశైలిపై కూడా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం గాయపడిన బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చట్టం సామాన్యుడికి రక్షణ కల్పించేందుకా...? లేక బలవంతుల చేతిలో బలహీనులు బలైపోవడానికా...? అనే ప్రశ్నకు చిత్తూరు జిల్లా నగరి మండలంలో జరిగిన ఈ ఘటన అద్దం పడుతోంది. నగరి మండలం ఓజీ కుప్పం పంచాయతీలో నివసిస్తున్న ఆర్. వెంకటేశ్వర్, శాంతిలకు చెందిన తమ సొంత భూమికి విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. బాధితుల వాదన ప్రకారం... కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా, స్థానిక స్థాయిలో విద్యుత్ శాఖ అధికారులు వాటిని అమలు చేయకుండా ఆలస్యం చేశారని ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో... విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్న సమయంలో చందు, సుబ్రమణ్యం అనే వ్యక్తులు మరికొందరితో కలిసి తమ భూమిలోకి చొరబడి దాడి చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్, శాంతి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన వెనుక భూ కబ్జాదారులకు కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారంటూ బాధితులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఉన్నతాధికారుల ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు... స్థానిక పోలీసుల వ్యవహారంపై కూడా బాధితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన వారు బాధితులకు న్యాయం చేయకుండా ఒత్తిళ్లు తెస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఒక సాధారణ విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్ల తరబడి న్యాయపోరాటం చేయాల్సి రావడం... చివరకు దాడులకు గురై ఆస్పత్రి పాలవడం... ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ ఘటనపై బాధితులు చేసిన ఆరోపణలపై సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని కోరుతున్నాం

# భారత్ కు జిన్ పింగ్!

**న్యూఢిల్లీ,** : 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత భారత్?చైనా సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత దాదాపు ఆరేళ్లపాటు భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాకు వెళ్లలేదు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్‌ను సందర్శించలేదు. ఇటీవలే భారత్?చైనా సంబంధాలు మళ్లీ పునరుద్ధరణ జరిగింది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్రమోదీ కొన్ని నెలల క్రితం చైనా పర్యటనకు వెళ్లారు. ఇక ఇప్పుడు సెప్టెంబర్ 12?13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సమ్మిట్‌కు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం ఉంది. దీంతో రెండు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతలను మరింత తగ్గించి, కొత్త సంబంధాల పునాది వేసే అవకాశంగా ఉంది. గల్వాన్ ఘర్షణ తర్వాత సరిహద్దు ఉద్రిక్తతలు, సైనిక ఘర్షణలు, వాణిజ్య పరిమితులు వంటివి రెండు దేశాల సంబంధాలను దెబ్బతీశాయి. 2019లో మామల్లపురంలో జరిగిన అనధికారిక సమ్మిట్ తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రాలేదు. అయితే ఇటీవలి కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో కొంత మెరుగుదల కనిపిస్తోంది. 2024లో కజాన్‌లోనూ, 2025లో తియాన్‌జిన్‌లోనూ ప్రధాని మోదీ, జిన్‌పింగ్ కలుసుకున్నారు. సరిహద్దు విషయంలో కొన్ని అవగాహనలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ రాక భారత్?చైనా సంబంధాల్లో మరో ముఖ్యమైన మలుపుగా మారే అవకాశం ఉంది. భారత్ బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న సందర్భంలో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచ రాజకీయాల్లో కూడా ముఖ్యమైనది. రష్యా, ఇరాన్ వంటి దేశాల నాయకులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. పశ్చిమాసియా సంక్షోభం, గ్లోబల్ సౌత్ సమస్యలు, ఆర్థిక సహకారం వంటి అంశాలు చర్చల్లో ఉంటాయి. జిన్‌పింగ్ హాజరైతే ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. సరిహద్దు సమస్యలు, వాణిజ్య అసమతుల్యత, పెట్టుబడులు వంటి అంశాలపై చర్చ జరగవచ్చు. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య నమ్మకం పెరిగే అవకాశం ఉంది. వాణిజ్య సంబంధాలు మెరుగుపడటం, సరిహద్దు ఉద్రిక్తతలు మరింత తగ్గడం, బహుపక్ష వేదికల్లో సహకారం పెరగడం వంటి ఫలితాలు రావచ్చు. అయితే సరిహద్దు విషయంలో ఇంకా పూర్తి పరిష్కారం లేకపోవడం, పరస్పర అపనమ్మకం, ప్రాంతీయ రాజకీయాలు వంటివి సవాళ్లుగా ఉంటాయి. అయితే జిన్‌పింగ్ పర్యటనపై? అధికారిక ప్రకటన ఇంకా రాలేదుగల్వాన్ ఘటన తర్వాత తొలిసారి జిన్‌పింగ్ భారత్‌కు రావడం రెండు పెద్ద ఆసియా శక్తుల మధ్య సంబంధాలను కొత్త దిశలో నడిపించే అవకాశం ఉంది. బ్రిక్స్ వేదిక దీనికి అనుకూల వాతావరణం కల్పిస్తుంది. అయితే నిజమైన పురోగతి సరిహద్దు, వాణిజ్య సమస్యలపై కాంక్రీట్ చర్యలపైనే ఆధారపడి ఉంటుంది.

# లక్ష కోట్లతో పీపీపీలు... నెంబర్ వన్



విజయవాడ, : భారతదేశంలో మౌలిక వసతుల విప్లవాత్మక అభివృద్ధి కోసం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రూపొందించిన పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ప్రాజెక్టుల పైప్‌లైన్‌లో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆర్థిక వ్యవహారాల శాఖ విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం రాష్ట్రాల వారీగా పిలిచిన ప్రతిపాదిత పీపీపీ ప్రాజెక్టుల విలువ, సంఖ్య పరంగా ఏపీ అగ్రభాగాన నిలిచింది. రాష్ట్రంలో ఏకంగా రూ. 1,15,578.81 కోట్ల అంచనా వ్యయంతో 270 మౌలిక వసతుల ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నట్లు కేంద్రం తన నివేదికలో స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం రూ. 17 లక్షల కోట్లకు పైగా విలువైన 852 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం ఒకే గొడుగు కిందకు తెచ్చి, ప్రైవేట్ పెట్టుబడిదారులకు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించింది. ఈ జాబితాలో తమిళనాడు రూ. 87,639.65 కోట్ల విలువైన 70 ప్రాజెక్టులతో రెండో స్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్ రూ. 65,496.50 కోట్లతో 21 ప్రాజెక్టులతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. అన్ని ర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ చాలా ముందంజలో ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికాభివృద్ధి, రోడ్లు, పోర్టులు, ఇంధన రంగం మరియు పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేయడంపై దృష్టి సారించింది. పీపీపీ విధానం ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం

ప్రాజెక్ట్ ప్రతిపాదనలను వేగంగా సిద్ధం చేసి కేంద్ర సమ్మతిని పొందింది. రహదారులు, ఓడరేవులు, లాజిస్టిక్ పార్కులు, ఇంధన రంగానికి చెందిన కీలక ప్రాజెక్టులను ఈ 270 ప్రతిపాదనల్లో పొందుపరిచారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ అధికారిక గణాంకాలు ఆంధ్రప్రదేశ్‌పై అంతర్జాతీయ, జాతీయ పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పారిశ్రామిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నిధుల కొరత లేకుండా పీపీపీ నమూనాలో ఈ మౌలిక ప్రాజెక్టులు పట్టాలెక్కితే, రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సరికొత్త ఊపు లభించనుంది.

# గ్రాస్ రూట్ కు దూరంగా కవిత...




**హైదరాబాద్,** : మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకే నే ఏడుస్తున్నా" అనే నానుడి తెలంగాణ రాజకీయాల్లో అచ్చం సరిపోతుంది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు విన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇదే నిజమనిపిస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు గురించి, లాభనష్టాల గురించి లోతుగా లెక్కలు వేసుకున్న తర్వాతే కేటీఆర్ విద్యార్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. కానీ కవిత మాత్రం ఆ మాత్రం ధైర్యం కూడా చేయలేకపోయారు. దాదాపు నెలరోజులుగా ఢిల్లీలో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నా, ఆ పోరాటాలు ఎంతో ఉద్రిక్తంగా మారినా ఆమె ఎప్పుడూ మొక్కుబడిగా స్పందించారే తప్ప విద్యార్థులకు నిజమైన అండగా నిలబడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదుఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు పూర్తిగా ముగిసిన తర్వాత మీడియా ముందుకు వచ్చి తాపీగా మాట్లాడడం ఆమె వైఫల్యానికి నిదర్శనం. ఆ సమయంలో ఊరుకుంటే బాగుండేది కానీ ఆమె అనవసరమైన విమర్శలకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు విద్యార్థులతో కలిసి శనివారం సాయంత్రం భారీ ర్యాలీలో పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల విజయాన్ని స్వయంగా తన ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థులు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేసే నాయకులకు ఇటువంటి విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. కాంగ్రెస్ పార్టీకి మొదట్నుంచీ విద్యార్థుల విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. ఆ పార్టీ ఎలాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఈ ఆందోళనలకు బహిరంగంగానే తన సంఘీభావం తెలిపింది. పార్లమెంటు లోపల, బయట విద్యార్థుల తరపున గట్టిగా పోరాడింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నేతలు అందరూ విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు నిర్వహించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కూడా ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గొన్నారు. కనుక విద్యార్థుల ఆందోళనలలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక భాగస్వామి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

# మండలి కోసం వడపోతలు షురూ

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గవర్నర్ కోటాకు చెందిన రెండు సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త నియామకాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ఈ స్థానాల్లో కొనసాగిన పందుల రవీంద్ర , జకియా ఖానం పదవీకాలం ముగియడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ( ఈ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం ఉండటంతో పలువురు నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, సామాజిక సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే నేతలు తమ పేర్లను పరిశీలించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మిత్రపక్షాలకు ఈ స్థానాలను కేటాయించకుండా రెండింటినీ టీడీపీనే భర్తీ చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు రాజకీయ చర్చ సాగుతోంది. దీంతో పార్టీ అంతర్గతంగా పోటీ మరింత పెరిగింది. ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. దీంతో ప్రభుత్వానికి అవసరమైన బిల్లులు సులభంగా ఆమోదం పొందుతున్నాయి. అయితే శాసన మండలిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వానికి ప్రతి అంశంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్ని కీలక బిల్లులపై మండలిలో తీవ్ర చర్చలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన ఫలితాలు రాకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయిఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక బిల్లులు శాసన మండలిలో ఆశించిన విధంగా ఆమోదం పొందలేదు. పార్టీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనతో తీసుకొచ్చిన బిల్లు మండలిలో నిలిచిపోయింది. అలాగే పీపీపీ విధానంలో కొన్ని మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలు మండలిలో ప్రభుత్వ వాదనను మరింత బలంగా వినిపించే నాయకుల అవసరాన్ని టీడీపీ ముందుకు తెచ్చాయి. అందుకే సభలో దూకుడుగా వాదించే, ప్రతిపక్ష విమర్శలకు సమర్థంగా సమాధానం చెప్పగల నాయకులను ముందుకు తీసుకురావాలనే ఆలోచనకు పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యూహంలో భాగంగానే శ్రీకాకుళం (కు చెందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. ఆమె పార్టీ తరఫున చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మండలిలో మరింత దూకుడుగా వాదించే నాయకులు అవసరమనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి బలమైన వాక్చాతుర్యం కలిగిన, ప్రతిపక్షంపై సమర్థంగా ఎదురుదాడి చేయగల నేతలను ఎంపిక చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్ రాజకీయ




అవసరాలు వంటి అంశాలను కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది. పార్టీకి విధేయతతో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం కూడా ఉంది. మొత్తంగా ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కేవలం నామినేషన్ ప్రక్రియ మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ వ్యూహాలకు కూడా కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. అందుకే తుది ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శాసన మండలిలో ఖాళీ అయిన.. రెండు స్థానాలను భర్తీ చేసే విషయంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారు. ఈ రెండు సీట్లు కూడా గవర్నర్ కోటాలో భర్తీ చేసేవే కావడం గమనార్హం. ప్రస్తుతం కూటమి సర్కారుకు గవర్నర్ అనుకూలంగానే ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి పెద్దగా ఎలాంటి ఇబ్బందులు ఉండే అవకాశం లేదు. దీంతో ఎవరిని ఎంపిక చేసినా ఇట్టే వారు మండలిలో కూర్చుంటారు. దీంతో నాయకులు మరిన్ని ఆశలు పెట్టుకున్నారు. గతంలో తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎంపిక వివాదం అయింది. సుప్రీంకోర్టు వరకు సాగింది. అయితే.. ఇలాంటి వివాదాలు ఏపీలో కనిపించడం లేదు. దీంతో బాబు నిర్ణయమే ఫైనల్ అన్నట్టుగా ఉంది. ఇది నాయకుల్లో మరిన్ని ఆశలు రేకెత్తిస్తోంది. అయితే.. తాజాగా సీనియర్ నాయకులతో సచివాలయంలో చంద్రబాబు భేటీ అయినా.. ఈ విషయంపై ఆయన ఎక్కడా స్పందించలేదు. ఇది మరింతగా నాయకుల్లో టెన్షన్ పెంచుతోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల సమయంలోనూ టీడీపీ కోటాలో ఎంపిక చేసేవారి పేర్లను ఇంతే గోప్యంగా ఉంచారు. ఫలితంగా ఆశలు పెట్టుకున్నవారు.. చివరి వరకు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారు. ఎంపిక ప్రక్రియ అయిపోయిన తర్వాత..ఆశలు పెట్టుకున్న అందరూ నిరుత్సాహానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా బాబు బాంబు పేలుస్తారా? అనేది చర్చకు దారితీసింది. అలా వద్దని.. సడెన్‌గా పేర్లను వెల్లడిస్తే.. కేడర్‌లో చులకన అవుతున్నామని ఆశావహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని, అయితే.. ఆ నిర్ణయమేదో సాధ్యమైనంత త్వరగా ప్రకటిస్తే.. కేడర్‌ను సంతృప్తి పరిచేందుకు.. తమ ఫ్యామిలీలను సంతృప్త పరిచేందుకు కూడా అవకాశం ఉంటుందని అంటున్నారు. మొత్తంగా ఈ విషయంపై టీడీపీలో చర్చ సాగుతోంది. కొందరు నాయకులు వస్తుందో రాదో అన్న బెంగతో తరచుగా ఫోన్లు కూడా చేస్తున్నారు. మరి చంద్రబాబు ఎ వరిని కరుణిస్తారో చూడాలి. ఏదేమైనా సడెన్‌గా కాకుండా ముందుగానే ప్రకటించాలని నాయకులు కోరుతున్నారు.

# వడివడిగా హైకోర్టు బెంచ్ ఏర్పాట్లు

కర్నూలు, : రాయలసీమ ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి ఆకాంక్ష అయిన కర్నూలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన తీవ్ర ఆసక్తికరమైన చర్చకు తెరలేపింది. 90 రోజుల్లో కర్నూలులో హైకోర్టు బెంచ్ అందుబాటులోకి వస్తుందని ఆయన ప్రకటించారు. అయితే, ఒక రాష్ట్రంలో లేదా ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం అనేది కేవలం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలోని అంశం మాత్రమే కాదు. దీనికి సుదీర్ఘమైన రాజ్యాంగపరమైన, న్యాయపరమైన, పరిపాలనాపరమైన ప్రక్రియలు అవసరమవుతాయి. అందుకే 90 రోజుల గడువు సాధ్యమేనా? అసలు బెంచ్ ఏర్పాటు వెనుక ఉండే చట్టపరమైన క్రమం ఏమిటి? సాధారణంగా ఏదైనా రాష్ట్రంలో హైకోర్టుకు చెందిన ఒక ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయాలంటే ది స్టేట్ హైకోర్ట్స్ యాక్ట్ లేదా సంబంధిత పునర్వ్యవస్థీకరణ చట్టాల నిబంధనలను అనుసరించాల్సి ఉంటుంది. కర్నూలులో బెంచ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొదట రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించాలి. అనంతరం, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలోని ఫుల్ కోర్ట్ ముందుకు ఈ ప్రతిపాదన వెళుతుంది. హైకోర్టు ఫుల్ కోర్ట్ ఈ బెంచ్ ఏర్పాటుకు సాంకేతిక, మౌలిక వసతుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి పూర్తి స్థాయిలో ఆమోదం తెలపాల్సి ఉంటుంది. హైకోర్టు ఫుల్ కోర్ట్ అంగీకారం తెలిపిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కేంద్ర న్యాయ శాఖ కు నివేదిస్తుంది. కేంద్ర ప్రభుత్వం దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి , సుప్రీంకోర్టు కొలీజియం పరిశీలనకు పంపుతుంది. సుప్రీంకోర్టు సీజేఐ , కొలీజియం నుండి అనుమతి లభించిన తర్వాత మాత్రమే, కేంద్ర హోంశాఖ భారత రాష్ట్రపతి ఆమోదం కోసం ఫైలును పంపుతుంది. భారత రాజ్యాంగంలోని అధికరణ 214, సంబంధిత నిబంధనల ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చట్టబద్ధంగా రూపుదిద్దుకుంటుందిరాజ్యాంగపరమైన ఈ ప్రక్రియతో పాటు క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన అత్యంత ప్రధానమైనది. బెంచ్ నిర్వహణకు అవసరమైన తాత్కాలిక లేదా శాశ్వత భవనాలు, న్యాయమూర్తులకు నివాస సదుపాయాలు , కోర్టు హాళ్లు, రిజిస్ట్రీ సెక్షన్లు,




అడ్వకేట్ రూమ్‌లు, పోలీస్ బందోబస్తు , డిజిటల్ నెట్‌వర్కింగ్ వంటి మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయాలి. వీటితో పాటు అమరావతిలోని ప్రధాన హైకోర్టు నుండి కర్నూలు బెంచ్‌కు ఏ ఏ జిల్లాల కేసుల అధికార పరిధి బదిలీ చేయాలనే దానిపై న్యాయ పరిపాలనా పరమైన స్పష్టత రావాల్సి ఉంటుందిఇంతటి సుదీర్ఘ ప్రక్రియ ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేష్ 90 రోజుల గడువు విధించడం వెనుక కూటమి ప్రభుత్వ వ్యూహాత్మక ఆలోచన ఉందని రాజకీయ, న్యాయ విశ్లేషకులు భావిస్తున్నారు. కర్నూలులో ఇప్పటికే లోకాయుక్త వంటి న్యాయ సంస్థలకు ఉద్దేశించిన భవనాలు సిద్ధంగా ఉన్నందున, ప్రాథమికంగా తాత్కాలిక భవనంలో బెంచ్ కార్యకలాపాలు ప్రారంభించే వెసులుబాటును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రంతో మంచి సఖ్యతతో ఉన్నందున, రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం త్వరితగతిన పూర్తి చేసి, సుప్రీంకోర్టు, హైకోర్టు సీజేల అనుమతుల ప్రక్రియను ఫాస్ట్ ట్రాక్ చేయాలనేది లోకేష్ వేసిన కచ్చితమైన ముందస్తు ప్రణాళికగా కనిపిస్తోంది. గతంలో బెంచ్ ఏర్పాటు ప్రక్రియలపై న్యాయవాదుల నిరసనలు, వినతులు జాప్యానికి కారణమైన ఆధారాలు ఉన్నాయి. అందువల్ల, 90 రోజుల్లో అన్ని రాజ్యాంగ ఆమోదాలు, రాష్ట్రపతి ఉత్తర్వులు పొందడం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో పరిపాలనాపరమైన క్లియరెన్సులను వేగవంతం చేస్తే, నిర్ణీత సమయంలో లేదా దానికి సమీప కాలంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ కల సాకారమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# భువనేశ్వరి ఆగ్రహం...



తిరుపతి, : నారా భువనేశ్వరి గత మూడు రోజుల నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అయితే నారా భువనేశ్వరి ఎప్పుడూ రాజకీయాలు మాట్లాడరు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు దాదాపు నాలుగు సార్లు ఎన్నికయినప్పటికీ నారా భువనేశ్వరి పాలన వ్యవహారాల్లోనూ, రాజకీయాల్లోనూ ఆమె జోక్యం కనపడదు. కేవలం కుటుంబ బాధ్యతలతో పాటు తాను నిర్వహిస్తున్న హెరిటేజ్ వంటి పరిశ్రమలకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే చూస్తున్నారు. నారా భువనేశ్వరి పక్కా బిజినెస్ ఉమెన్. అయితే ఎన్నికల సమయంలో మాత్రం కేవలం కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. అంతే తప్ప ఎటువంటి రాజకీయ వ్యవహారాలను నారా భువనేశ్వరి పట్టించుకోరు... నారా భువనేశ్వరిలో కోపం కనిపించదు. మృదుస్వభావి. అందరినీ నవ్వుతూ పలకరిస్తారు. అమ్మగా ఆమెను ఆప్యాయతను పంచుతారు. అలా చంద్రబాబుతో సమానంగా కుప్పం నియోజకవర్గ ప్రజలకు చేరువయ్యారు. నారా భువనేశ్వరి మాత్రమే కాదు లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి కూడా రాజకీయాలను అస్సలు పట్టించుకోరు. వారు కుటుంబం, వ్యాపారాలకే పరిమితమై హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అలాంటి నారా భువనేశ్వరి కి కోపం వచ్చింది. ఒక్కసారిగా ఆవేదన ఉప్పొంగింది. కుప్పం నియోజకవర్గం పర్యటనలో ద్రౌపది చిత్రపటాన్ని చూసి నారా భువనేశ్వరి భావోద్వేగానికి గురయ్యారు. కుప్పం పర్యటనలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై నారా భువనేశ్వరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనను అసెంబ్లీలో అవమానించారని... అసెంబ్లీలో తనను నిండు సభలో అవమానించారని, ఆ సంఘటన మహాభారతంలో ద్రౌపది వస్త్రాపహరణాన్ని తలపించిందని కంటతడి పెట్టుకున్నారు. కౌరవులు సభలో ద్రౌపదిని అవమానించినట్టుగానే, గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం తన చరితను హేళన చేశారని మండిపడ్డారు. తన భర్తకు తానేంటో తెలుసునని, తన భర్త చంద్రబాబుకు బాగా తెలుసునని , ఏ మహిళపై వ్యక్తిగత విమర్శలు చేసే హక్కు ఎవరికీ లేదని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. రాజకీయాల్లో పోరాటాలు ఎవరిపై చేయాలన్నా చేసుకోవచ్చు కానీ, ఇళ్లలోని స్త్రీలను లాగి అవమానించడం అత్యంత హేయమని ఆవేదన వెలిబుచ్చారు. మగ అహంకారంతో గత ప్రభుత్వంలో వ్యవహరించి తనను హేళన చేయడాన్ని ఆమె గుర్తు చేసుకుని బాధపడ్డారు. ఇది రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.

# రంగంలోకి రోజా



**తిరుపతి,** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక కొత్త పరిణామం పార్టీ శ్రేణులకు గందరగోళపరుస్తోంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఒక కుదుపు. మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ యాక్టివ్ కావడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. ఆమె సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఆమెను పక్కనపెట్టి బీసీ నేతకు అవకాశం ఇస్తారని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. ఈ విషయంపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు. నగిరి నియోజకవర్గంలో రోజా అభ్యర్థిత్వం మార్పు చేయాలని ఆయన కోరుతూ వచ్చారు. ఎందుకంటే రోజా ఉంటే పెద్దిరెడ్డికి ఇబ్బందికరమే. ఒకవేళ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీనియర్ మంత్రిగా పెద్దిరెడ్డి ఉంటారు. అదే జిల్లాలో రోజా మంత్రిగా ఉంటే తనకు ఇబ్బందికరమని పెద్దిరెడ్డికి తెలుసు. అందుకే మొన్నటి ఎన్నికల్లో రోజా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు పెద్దిరెడ్డి. కానీ జగన్ చివరి నిమిషంలో ఆమెకు చాన్స్ ఇచ్చారు. ఈసారి ఆమెను తప్పిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. కానీ ఇప్పుడు రోజాను మళ్ళీ తెరపైకి తేవడంతో పెద్దిరెడ్డి తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది. ఇటీవల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి బిజెపిలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దానికి కారణం లేకపోలేదు. జగన్ స్థాయిలో పెద్దిరెడ్డి ఫ్యామిలీని టార్గెట్ చేసుకుంది కూటమి ప్రభుత్వం. అయితే ఇంతవరకు జగన్మోహన్ రెడ్డిని టచ్ చేయలేదు కానీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు మద్యం కుంభకోణంలో. అయితే ఈ పరిణామాలతో తీవ్ర కలత చెందారు పెద్దిరెడ్డి. మరోవైపు మద్యం కుంభకోణంలో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కనీసం జగన్మోహన్ రెడ్డి పరామర్శించిన దాఖలాలు లేవు. అప్పటినుంచి ఏర్పడిన గ్యాప్ అలానే విస్తరించింది. ఇప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై అటవీ భూముల వ్యవహారం, ఆపై రెవెన్యూ రికార్డుల దహనం కేసు వెంటాడుతోంది. ఇన్ని అవమానాలు పడి జగన్మోహన్ రెడ్డి కోసం పార్టీలో ఉండాలా.. ఆపై తన ప్రత్యర్థి రోజాను ప్రోత్సహించడం ఎంత మాత్రం మింగుడు పడడం లేదు పెద్దిరెడ్డికి. అందుకే బిజెపిలోకి వెళ్లిపోవాలన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పొలిటికల్ గా సైలెంట్ గా ఉన్నారు రోజా. ఆమెకు నగిరి టిక్కెట్ ఇచ్చేందుకు జగన్ వెనుకడుగు వేస్తున్నారు అన్న ప్రచారం నేపథ్యంలోనే ఆమె చెన్నైలో ఉండిపోయారన్న టాక్ నడిచింది.. క్రమేపీ ఆమె వైసీపీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం సాగింది. కానీ ఉన్నట్టుండి ఆమెను తిరిగి చిత్తూరు రాజకీయాల్లోకి తేవడం.. మరింత స్వేచ్ఛ ఇవ్వడం హాట్ టాపిక్ అవుతోంది. పెద్దిరెడ్డి పై ప్రోత్సహించేందుకే జగన్ ఆమెను తీసుకొచ్చినట్లు టాక్ నడుస్తోంది. ఒకవేళ బిజెపిలోకి పెద్దిరెడ్డి ఫ్యామిలీ వెళితే రోజా ఇప్పుడు ప్రత్యామ్నాయంగా చిత్తూరు జిల్లాలో నాయకత్వ బాధ్యతలు చూస్తారని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వైసీపీలో సాహూ ఆన్ డ్యూటీ..

**విజయవాడ,** : వైసీపీ అధినేత వైఎస్ జగన్ వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తను మార్చినట్లు తెలిసింది. కపిల్ సాహును ఆయన నియమించుకున్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. జగన్ పర్యటనలను డిజైన్ చేయడంతో పాటు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా నివేదికలను కపిల్ సాహు టీం జగన్ కు అందిస్తున్నట్లు సమాచారం. అందుకే జగన్ ఈసారి ఎన్నికల్లో తమదే గెలుపు అన్న ఆత్మవిశ్వాసంతో ఉన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. కపిల్ సాహు టీం ఇప్పటికే ఏపీ రాజకీయాలపై ఫోకస్ పెట్టిందని అంటున్నారు. జగన్ ఎక్కడకు వెళ్లినా విపరీతమైన జనం రావడం, టూర్ ఆలస్యమవ్వడం వ్యూహకర్త వ్యూహంలో భాగమేనని అంటున్నారు. అయితే ఈ పేరు అధికారికంగా బయటకు రాకపోయినా అనధికారికంగా కపిల్ సాహు డ్యూటీలోకి దిగినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. టీవీకే అధినేత విజయ్ ఎన్నికల వ్యూహకర్త గా కపిల్ సాహు వ్యవహరించారు. ఆయన ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బృందంలో పనిచేసి, ఆ తర్వాత సొంతంగా 'పొలిటికల్ కన్సల్టింగ్ డొమైన్' అనే సంస్థను ఏర్పాటు చేసి విజయ్ పార్టీ టీవీకే విజయం కోసం పనిచేశారు. తొలిసారి విజయ్ ను ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోబెట్టడంలో కపిల్ సాహు కీలకంగా వ్యవహరించారు. తక్కువ సీట్లు వచ్చినప్పటికీ కపిల్ సాహు టీం సోషల్ మీడియాలో డ్రైవ్ చేయడం, విజయ్ కు అనుకూలంగా మార్చడంలో సక్సెస్ అయ్యారు. ఇదే విషయాన్ని వైసీపీ అధినేత జగన్ గుర్తించి ఆయనను తనకు 2029 ఎన్నికల వ్యూహకర్తగా ఉండాలని కోరినట్లు తెలిసింది. దీంతోకపిల్ సాహు ఇందుకు అంగీకరించినట్లు తెలిసింది. ఇప్పటికే కపిల్ సాహు టీం జగన్ వ్యవహారాలను పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతతిన్నాయి. ప్రశాంత్ కిషోర్ సంస్థ ఐ ప్యాక్ లో పనిచేసిన అనుభవంతో,డాటా విశ్లేషణ, ప్రచార ప్రణాళికలు రూపొందించడంలో కపిల్ సాహు టీంకు మంచి పేరు ఉండటంతో జగన్ దృష్టిలో పడ్డారు. తనకు ప్రధాన మీడియా వ్యతిరేకం కావడం, డిజిటల్ ప్రచారంపై ఎక్కువగా ఆధారపడి రావాల్సి ఉండటంతో జగన్ కపిల్ సాహును ఎన్నికల వ్యూహకర్తగా ఎంచుకున్నారంటునారు. తాను నేరుగా ఎక్కువ మీడియా సమావేశాల్లో పాల్గొనకపోయినా, సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి వెళ్లేలా పటిష్టమైన వ్యూహాన్ని అమలు చేయడం, సంక్షోభ సమయాల్లో సమన్వయం, ప్రచార సరళిని నిర్వర్తించడంలో కపిల్ సాహు బృందం కీలక పాత్ర పోషించనుందని చెబుతున్నారు. మరి కపిల్ సాహు ఎంత మేరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# ఫుల్ రేంజ్ లో లోకేష్ పాలిటిక్స్

**విజయవాడ,** : మంత్రి నారా లోకేష్.. ఫుల్ రేంజ్‌లో తన రాజకీయాలను విస్తరిస్తున్నారు. ఇటీవల కాలంలో పార్టీపై ఆయ న పట్టు పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతున్నాయి. నియోజకవర్గాలు, జిల్లాలు.. ఇలా ఎక్కడ ఎప్పుడు ఏది అవసరమో గుర్తించి.. దానికి అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. ఒకవైపు పాలన చూసుకుంటూ.. మరోవైపు.. పార్టీ పనుల్లోనూ బిజీబిజీగా గడుపుతున్నారు. తాజాగా కర్నూల్లో నిర్వహించిన సమావేశం లోకేష్ దూకుడుకు పక్కా రియాక్షన్ ఇచ్చింది. =పార్టీ కార్యక్రమాలకు ఇటీవల కాలంలో దూరంగా ఉంటూ వచ్చిన వారు కూడా.. తాజాగా లోకేష్ వస్తున్నారని తెలిసిన వెంటనే నాయకులు క్యూకట్టారు. అప్పటి వరకు ఉన్న విభేదాలను కూడా కొందరు నాయకులు దూరం పెట్టి చేతులు కలిపారు. లోకేష్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భేషజాలకు పోకుండా చేతు లు కలిపారు. ఇది.. పార్టీలో ఐక్యతకు నిదర్శనంగా మారిందని సీనియర్లు చెబుతున్నారు. నిజానికి కొన్నాళ్లుగా కర్నూలు తమ్ముళ్ల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ం. నిజానికి టీడీపీలో తరం మారుతున్న సంధికాలంలో నాయకుల పరిస్థితి.. అధిష్టానం ఆలోచనలు వంటివి ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. చంద్రబాబుకు లోకేష్‌కు మధ్య వ్యత్యాసం.. దూకుడు వంటివి నాయకుల మధ్య ఆలోచనలను మారుస్తున్నాయి. చంద్రబాబు అయితే.. చెప్పింది వింటారు.. బుజ్జగిస్తారు..




సమయం ఇస్తారు.. అనే భరోసా ఉంటుంది. దీంతో తప్పులు చేసిన నాయకులు కూడా వివరణ, విచారణలతో ఏదో ఒకరకంగా బయట పడుతున్నారు.కానీ, లోకేష్ విషయానికి వస్తే.. ఆయన దగ్గర ఇలాంటి కుదరడం లేదు. దీనికి అనేక ఉదాహరణలు కూడా ఉన్నాయి. మైలవరం నుంచి పెనమలూరు వరకు.. పలు నియోజకవర్గాల్లో చోటు చేసుకున్న వివాదాలను లోకేష్ తనదైన శైలిలో పరిష్కరించారు. ఆయనేమీ సాగదీత ధోరణికి చాన్స్ ఇవ్వరు. ఫటాఫట్.. అన్నట్టు గా నాయకులతో మొహంమీదే మాట్లాడేస్తున్నారు. దీంతో నాయకుల మధ్య ఐక్యత పెంచేందుకు.. పార్టీని లైన్‌లో పెట్టేందుకు ఈ పరిణామాలు దోహదపడుతున్నాయి. ఇదే ఇప్పుడు కర్నూలులో నాయకులు తిరిగి కలుసుకునేందుకు అవకాశం కల్పించిందని అంటున్నారు.

# వీర మహిళలకు పెద్ద పీట....

**కాకినాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీ పదవుల్లోనూ, ఇకపై ప్రభుత్వ నియామకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా పార్టీ పదవులపై కసరత్తుచేస్తున్న పవన్ కల్యాణ్ జనసేనలో మహిళలకు ప్రాధాన్యత తక్కువగా ఉందని గుర్తించారు. అలాగని జనసేనలో మహిళానేతలకు కొదవలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక మహిళకు మాత్రమే అవకాశం ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో కొందరికి కట్టబెట్టినా వారు పెద్దగా హైలెట్ కాలేదు. అందుకే ఈసారి పార్టీ పదవుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు తెలిసింది. నేతలు ఏదో ఒక వివాదంలో చిక్కుకోవడం పవన్ కల్యాణ్ కు ఇబ్బందిగా మారింది. అదే మహిళలయితే పార్టీ కోసం, తన మాటకు కట్టుబడి నియోజకవర్గంలో పనిచేస్తారని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినా, ముందుగా పార్టీ పదవుల్లో వారికే అగ్రతాంబూలం ఇవ్వాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జుల విషయంలో జరుపుతున్న కసరత్తులో మహిళ పేర్లను ఎక్కువగా పవన్ పరిశీలిస్తున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళ రిజర్వేషన్లు కూడా అమలు కానుండటంతో పాటు మహిళలయితే వివాదాలకు దూరంగా ఉంటారని పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు. జనసేనలో వీర మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ వీర మహిళలున్నారు. వారిలో బలమైన సామాజికవర్గం, ఆర్థిక పరిస్థితులను చూసిన తర్వాత పార్టీ పదవులకు ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

జిల్లా అధ్యక్షులుగా కూడా ఎక్కువ మంది మహిళలకు అవకాశమిస్తే తమకు రాజకీయంగా మైలేజీ దొరకడమే కాకుండా, ఇబ్బందులు కూడా ఉండవని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అనేక జిల్లాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయకపోవడంతో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పార్టీ కార్యవర్గాన్ని అప్పట్లో రద్దు చేశారు. ఇప్పుడు దాదాపు అన్ని పదవులు రద్దయ్యాయి. అలాగే పార్టీ అధికార ప్రతినిధులుగా మహిళలకే చోట కల్పించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# ఉల్లిగడ్డ పొట్టులో ఉన్న లాభాలు..!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

# వ్యాయామం చేయకుండానే బరువు తగ్గొచ్చు!


నేటి కాలంలో చక్కెర లేనిదే మన రోజు గడవదు. ఉదయం తాగే టీ, కాఫీ నుంచి రాత్రి తినే స్వీట్ల వరకు ప్రతి దాంట్లోనూ పంచదార ఒక అంతర్భాగమైపోయింది. అయితే, ఈ తీపి పదార్థాలు శరీరానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అధిక బరువు, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు మరియు దంత క్షయానికి చక్కెర ప్రధాన కారణం. మరి కేవలం ఆహారంలో చక్కెరను పక్కన పెడితే ఎంత బరువు తగ్గొచ్చో తెలుసా? బరువు తగ్గాలని కఠినమైన వర్కౌట్లు చేస్తున్నా ఫలితం రావడం లేదా? అయితే మీరు తీసుకునే తీపి పదార్థాలపై ఒక్కసారి కన్నేయండి.

డాక్టర్ సుధీర్ కుమార్ ఒక 40 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుని ఈ లెక్కలు వివరించారు. కేవలం పైన చెప్పిన ఆహార పదార్థాలను మానేయడం ద్వారా, సదరు వ్యక్తి నెలకు సుమారు 1.5 కిలోల బరువు తగ్గుతారని డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఏ విధమైన కొత్త వ్యాయామాలు చేయకుండానే ఏడాదికి సుమారు 18 కిలోల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. లిక్విడ్ క్యాలరీల (సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్) వల్ల కడుపు నిండిన అనుభూతి కలగదు. వీటిని చాలా త్వరగా తాగేయొచ్చు, దీనివల్ల మనం తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి ఇస్తాం.

అందుకే ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్ మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమవుతున్నాయి. బయట దొరికే ఆహార పదార్థాలు కొనేముందు వాటిపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్ చదవండి. సాధ్యమైనంత వరకు సహజమైన పండ్లనే తినండి, రసాలు కాదు. చక్కెరను తగ్గించడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవల్స్ కూడా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. చక్కెరను మానేయడం అనేది కేవలం బరువు తగ్గడానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ముఖ్యం. అయితే ఈ లెక్కలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కాబట్టి మీ వయస్సు, ఆరోగ్య స్థితిని బట్టి సరైన డైట్ ప్లాన్ కోసం నిపుణులను సంప్రదించడం మంచిది.



# బొప్పాయి తింటే..!



బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ

సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయిలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారం సమయంలో బొప్పాయి పండును తినడం ఉత్తమం. ఇది రోజంతా జీర్ణ వ్యవస్థలో సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, బొప్పాయి ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది కాబట్టి, రాత్రిపూట కూడా తినవచ్చు. కానీ భోజనం తర్వాత కనీసం 3 నుంచి 4 గంటల వరకు పండ్లు తినకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే భోజనం చేసిన వెంటనే తినడం వల్ల జీర్ణవ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అల్పాహారంగా బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. కడుపును తేలికగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి శక్తి లభిస్తుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలోనూ సహాయపడుతుంది. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

# మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అలా కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావిస్తే మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయితే మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపోయే సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం.. మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల

చిన్న విశ్రాంతి వల్ల పని సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వారికి లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్‌లా పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా ఉత్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే: మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దాటితే మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట కంటే ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.

# విష్ణు విశాల్ ఆసక్తికర కామెంట్స్....



కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ 'గట్టి కుస్తీ-2' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం గతంలో సూపర్ హిట్‌గా నిలిచిన 'గట్ట కుస్తీ' కి సీక్వెల్‌గా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తి చేసుకున్న ఈ సినిమా , మరికొన్ని గంటల్లో అంటే జులై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఈ మూవీ రిలీజ్ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు విశాల్, స్టార్ హీరోయిన్ త్రిష వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన సీక్రెట్‌ను బయటపెట్టారు. విష్ణు విశాల్ మాట్లాడుతూ.. తాను ఈ విషయాన్ని ఇంతకు ముందెప్పుడూ ఎక్కడా చెప్పలేదని, ఇది చాలా ప్రత్యేకమైన విషయమని అన్నారు. ప్రస్తుతం హీరోయిన్ త్రిష దగ్గర ఉన్న పెంపుడు కుక్క, తన సొంత కుక్క అయిన 'టెడ్డీ' కూతురేనని విష్ణు విశాల్ నవ్వుతూ వెల్లడించారు. అది 'పూడిల్' జాతికి చెందిన చాలా ఖరీదైన, క్యూట్ కుక్క అని చెప్పారు. తన భార్య జ్వాలా గుత్తా, త్రిష ఇద్దరూ చాలా మంచి స్నేహితులని.. వారిద్దరూ కలిసినప్పుడల్లా తరచుగా కుక్కల గురించే మాట్లాడుకుంటూ ఉంటారని తెలిపారు. అయితే ఆమె కుక్క గురించిన ఈ పర్సనల్ విషయాన్ని తాను ఇలా బయటపెట్టినందుకు త్రిష ఏమీ అనుకోదని ఆశిస్తున్నట్లు విష్ణు విశాల్ సరదాగా చెప్పుకొచ్చారు. నిజానికి హీరోయిన్ త్రిషకు కుక్కలంటే ఎంత ప్రాణమో అందరికీ తెలిసిందే. తన పెంపుడు కుక్కలతో దిగిన ఫొటోలను ఆమె తరచుగా సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటారు. ఇటీవల తన వ్యక్తిగత విషయాలపై నెట్టింట ట్రోల్స్ చేసిన వారికి త్రిష గట్టి కౌంటర్ కూడా ఇచ్చారు.


# 'ఆయా షేర్' ఫస్ట్ వెర్షన్ ఓకే అయ్యింది..



నాని ప్రస్తుతం 'ది ప్యారడైజ్' చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమాలో మమతా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో కనిపించనుండగా, సుధాకర్ చేరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఈ సినిమా నుంచి 'ఆయా షేర్' అనే పాటను విడుదల చేశారు. ఈ పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని మంచి ఆదరణ పొందింది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. తాజాగా ఆయన ఈ పాట వెనుక ఉన్న కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ.. 'ఆయా షేర్' పాట తొలి వెర్షన్‌నే ఓకే అయిందని తెలిపారు. అయితే, ఆ తర్వాత కొన్ని మార్పులు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ పాట కోసం అనిరుధ్ ఎంతో కష్టపడ్డారని చెప్పారు. అలాగే, ఒకరోజు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తనకు ఫోన్ చేసి, అనిరుధ్ సూచన మేరకు ఇంకొన్ని పదాలు జోడించాలని చెప్పారని తెలిపారు. దానికి అనుగుణంగా పాటలో కొన్ని లిరిక్స్‌ను మార్చినట్లు కాసర్ల శ్యామ్ వెల్లడించారు. ప్రస్తుతం 'ది ప్యారడైజ్' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# గ్లామర్ బొమ్మల్లా కాకుండా గౌరవం ఇచ్చే పాత్రలు రాయండి....




యంగ్ హీరోయిన్ అదితి రావు హైదరీ పెళ్లైన తర్వాత కాస్త సినిమాలను తగ్గించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా అచీతూచీ అడుగులు వేస్తున్నారు. వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నప్పటికీ ఆశించినంత స్థాయిలో మెప్పించలేకపోతున్నాయి. అయినప్పటికీ అదితి నిరాశ చెందకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇటీవల 'గాంధీ టాక్స్' మూవీతో ప్రేక్షకులను అలరించారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అదితి ఆసక్తికర కామెంట్లు చేశారు. భారతీయ సినిమాల్లో మహిళల పాత్రలు, వారికి ఇచ్చే ప్రాధాన్యత మెల్లమెల్లగా మారుతోందని అదితి రావ్ అభిప్రాయపడ్డారు.

అయితే ఈ మార్పు దానంతట అదే రాదని.. నటీనటులు, దర్శకులు కలిసి మంచి కథలను సపోర్ట్ చేసినప్పుడే ఇది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కాబట్టి దర్శకులు

తమను నమ్మి, నిజాయితీతో కథలు చెబితే అది ఎప్పటికైనా గొప్పగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. సినిమాలో మహిళా పాత్రలను కేవలం గ్లామర్ కోసమే కాకుండా, వారికంటూ ఒక ప్రత్యేకత, గౌరవం ఉండేలా రాయాలని అదితి రావ్ హైదరి కోరారు.

ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఒక రిస్క్‌గా చూస్తున్నారని ఆమెఅన్నారు. అయితే, మహిళలు లేని జీవితం లేదు కాబట్టి ఆడవాళ్లు లేని కథలు ఎప్పటికీ పూర్తి కావని, అందుకే ఆ రిస్క్ తీసుకోవడంలో తప్పు లేదని అదితి స్పష్టం చేశారు.

# 'పినాక' రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్




కన్నడ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న గోల్డెన్ స్టార్ గణేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మైథలాజికల్ డ్రామా 'పినాక'. ఈ సినిమాతో ప్రముఖ కొరియోగ్రాఫర్ బి ధనంజయ దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఇందులో గణేష్ సరసన నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా.. రంగయణ రఘు, శ్రీనివాస మూర్తి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, టీజర్ అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్న తరుణంలో, చిత్రబృందం తాజాగా ఈ మూవీ అఫీషియల్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. నేడు జూలై2న గోల్డెన్ స్టార్ గణేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. ఈ సినిమాను అక్టోబర్ 2న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com